తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






హైదరాబాద్ సంపుటి : 5 సంచిక : 306 ఎడిటర్ - డా. బి. అనిల్ కుమార్ మంగళవారం 19.05.2026 పేజీలు : 12 వెల : 6/-


# కేబీఆర్ పార్కు వద్ద చెట్ల నరికివేత..

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

- పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ
- తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు
- కేబీఆర్ పార్కులో 1300 చెట్లను నరికేస్తున్నారని పిటిషన్



విజేత, హైదరాబాద్, మే 18 : హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్కు పరిధిలో పర్యావరణపరంగా సున్నిత ప్రాంతంలో 25 నుంచి 30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టివేయవద్దని ఆదేశించింది. ఈ పనుల కోసం పార్కు పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. చెట్లు తొలగించడానికి ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మాణం చేయవచ్చా? అని న్యాయస్థానం ప్రశ్నించింది. అలాంటి ప్రణాళిక ఏమీ లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని ఆరోపించారు. వాదనల అనంతరం ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై తెలంగాణ ఓఎంసీల కీలక ప్రకటన

- రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని వెల్లడి
- సరఫరాలను ఓఎంసీలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడి
- రాష్ట్రంలో 95 శాతం ఓటీపీ ఆధారిత డెలివరీ అనుసరిస్తున్నట్లు వెల్లడి



2

## బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక మలుపు.. - జీవితఖైదు పడే సెక్షన్ నమోదు

- పోక్సో కేసులో బండి భగీరథ్‌పై మరో కఠిన సెక్షన్ నమోదు
- బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం జరిగిందన్న ఆరోపణలు
- ప్రత్యేక అధికారిగా డీసీపీ రితిరాజ్ దర్యాప్తుతో కీలక మలుపు
- నేరం రుజువైతే పదేళ్ల నుంచి జీవిత ఖైదు వరకు శిక్ష పడే అవకాశం



2

## త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్.. ఇక ప్రయాణం సుఖమయం

- హైదరాబాద్ మెట్రోకు 60 కొత్త కోచ్‌లు
- ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం
- బెంగళూరు బీఈఎంఎల్‌తో ఒప్పందానికి రంగం సిద్ధం
- 15 నెలల్లో కోచ్‌ల సరఫరాకు సంస్థ హామీ
- పెరగనున్న రైళ్ల ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు ఊరట

2



## రౌడీషీటర్లతో రోడ్డుపై పరేడ్

### తహసీల్దారు సమక్షంలో రౌడీ షీటర్ల బైండోవర్

- ఖిల్లా వరంగల్ తహసీల్దారు కార్యాలయం వరకు నడిపించిన పోలీసులు
- తహసీల్దారు సమక్షంలో రౌడీ షీటర్ల బైండోవర్
- మధ్యాహ్నం 12 గంటల సమయంలో కవాతు



## కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు..

### - ఛార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ వెల్లడి

- ఈ నెల 21 నుంచి జూన్ 1 వరకు సరస్వతి అంత్య పుష్కరాలు
- రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు
- ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు రీజినల్ మేనేజర్ వెల్లడి
- మహాలక్ష్మి ప్రయాణికులకు ఉచిత ప్రయాణం ఉంటుందన్న రీజినల్ మేనేజర్




## నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు : ధర్మపురి అర్వింద్

- మహేశ్ గౌడ్‌ను అణగదొక్కాలనేది రేవంత్ కుట్ర అన్న అర్వింద్
- అందుకే నిజామాబాద్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆరోపణ
- కోమటిరెడ్డిని సీఎం చేయాలన్న అర్వింద్



విజేత, నిజామాబాద్, మే 18 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు.

2

## 8 మంది వద్ద అప్పులు - అందులో ఇద్దరిని లేపేశారు

- రంగారెడ్డి జిల్లాలో దారుణం
- అప్పు ఇచ్చిన 8 మందిని చంపేందుకు ప్లాన్
- ఇద్దరిని ఫామ్‌హౌస్‌కు పిలిపించి హత్య చేసిన నిందితులు
- బతికిపోయిన మిగిలిన ఆరుగురు

2



# కాళేశ్వరం అంత్య పుష్కరాలకు 3,360 బస్సులు
## - ఛార్జీలు పెంచుతున్నట్లు ఆర్టీసీ వెల్లడి

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 18 : కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3,360 బస్సులతో 5,772 ప్రత్యేక ట్రిప్పులను నడపనున్నారు. ఈ మేరకు వరంగల్ రీజినల్ మేనేజర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి జూన్ 1 వరకు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమక్షేత్రమైన కాళేశ్వరంలో పుష్కరాలు జరుగుతున్నాయని, ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక రవాణా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 5,772 ట్రిప్పులు నడిపేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. రీజియన్‌లోని హన్మకొండ, వరంగల్ 1, వరంగల్ 2, పరకాల, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, తొర్రూరు, మహబూబాబాద్ డిపోల నుంచి కాళేశ్వరానికి 59 ప్రత్యేక బస్సులు నడుస్తాయని తెలిపారు. హన్మకొండ బస్టాండ్ నుంచి మరిన్ని ప్రత్యేక బస్సులు ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల నుంచి నడిచే ఆర్టీసీ ప్రత్యేక బస్సులకు 50 శాతం అదనంగా వసూలు చేస్తామని అన్నారు. మహాలక్ష్మి ప్రయాణికులకు యథావిధిగా ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని అన్నారు.



# వరంగల్ లో రౌడీషీటర్లతో రోడ్డుపై పరేడ్ చేయించిన పోలీసులు

మొదటిపేజీ తరువాయి..
విజేత, వరంగల్, మే 18 : తెలంగాణలోని వరంగల్ జిల్లా కేంద్రంలో పోలీసులు రౌడీ షీటర్ల ఆట కట్టిస్తున్నారు. రౌడీ షీటర్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఏజే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు రౌడీషీటర్లను పోలీసులు బైండోవర్ చేశారు. ఆ రౌడీ షీటర్లను ఖిల్లా వరంగల్ తహసీల్దారు కార్యాలయం వరకు రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకుపోయారు. అనంతరం తహసీల్దారు సమక్షంలో వారిని బైండోవర్ చేశారు. కమిషనరేట్ పరిధిలో మొత్తం మొత్తం 764 మంది రౌడీ షీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ఈస్ట్ జోన్ పరిధిలో 275, వెస్ట్ జోన్ పరిధిలో 158, సెంట్రల్ జోన్ పరిధిలో 331 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు గుర్తించారు. రౌడీ షీటర్ల ప్రవర్తనను బట్టి పోలీసులు వారిని మూడు విభాగాలుగా విభజించారు. ఎవరిపై ఎలా నిఘా ఉంచాలో పక్కా ప్లాన్ సిద్ధం చేశారు. అయితే ఇటీవలి కాలంలో రౌడీషీటర్ల వేధింపులు ఎక్కువ కావడంతో పోలీసులు వారందరినీ పిలిపించి ఈరోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో మండుటెండలో రోడ్డుపై కవాతు చేయించారు. రౌడీషీటర్లను తహసీల్దార్ కార్యాలయానికి తరలించి మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేశారు.

# 8 మంది వద్ద అప్పులు... అందులో ఇద్దరిని లేపేశారు..!

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 18 : రంగారెడ్డి జిల్లాలో దారుణం జరిగింది. తమకు అప్పు ఇచ్చిన వారిని చంపేసిన దారుణ సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోని మొయినాబాద్ లో జంట హత్యలు జరిగాయి. ఈ కేసు విచారణలో పోలీసులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. కరీమా బేగం దంపతులు, మరో వ్యక్తి తమకు అప్పు ఇచ్చిన 8 మందిని చంపేందుకు ప్లాన్ చేశారు. అందులో ఇద్దరు మహిళలను చంపేశారు. మరో ఆరుగురిని కూడా హత్య చేసేందుకు ఫామ్‌హౌస్‌కు పిలిచారు. కానీ వారు రాకపోవడంతో ప్రాణాలు దక్కాయి. ఇద్దరు మహిళల హత్య ఘటన వెలుగు చూసిన తర్వాత తమకూ ప్రాణహానీ ఉందంటూ ఆరుగురు మహిళలు పోలీసులను ఆశ్రయించారు. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన అబేదాబేగం, మహబూబాబీ... అదే కాలనీలో ఉండే దంపతులు కరీమాబేగం, రెహమాన్, వీరి బంధువు నయీంకు వేర్వేరుగా కొంత డబ్బు అప్పుగా ఇచ్చారు. డబ్బు తిరిగి ఇస్తామని నమ్మించి ముందుగా మహబూబాబీని తొల్కట్ట ఫాంహౌస్ వద్దకు తీసుకువెళ్ళి గొంతు నులిమి హత్య చేసి, అక్కడే గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. ఆ తర్వాత అబేదా బేగంను కూడా అదేవిధంగా హత్య చేశారు. మిగిలిన ఆరుగురు మహిళలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు తవ్వకాలు చేపట్టారు. మొదట మహబూబాబీ అస్తిపంజరం బయటపడింది. ఆ తర్వాత అబేదాబేగం మృతదేహం కూడా బయటపడింది. నిందితులను విచారించగా, అప్పు ఇచ్చిన ఆరుగురిని కూడా చంపేందుకు ప్లాన్ చేసినట్లు ఒప్పుకున్నారు.

# త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్..
## - ఇక ప్రయాణం సుఖమయం

మొదటిపేజీ తరువాయి.. హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణికులకు త్వరలోనే పెద్ద ఊరట లభించనుంది. నిత్యం ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిపోతున్న మెట్రో రైళ్లలో ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసింది. బెంగళూరుకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ నుంచి ఈ కోచ్‌లను కొనుగోలు చేయనున్నారు. ఈ వారంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, బీఈఎంఎల్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో మొత్తం 56 రైళ్లు సేవలందిస్తున్నాయి. ఒక్కో రైలుకు మూడు కోచ్‌లు మాత్రమే ఉండటంతో ప్రతిరోజూ ప్రయాణించే దాదాపు 5 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎల్బీనగర్ – మియాపూర్, నాగోల్ – రాయదుర్గం మార్గాల్లో రైళ్లలో నిలబడటానికి కూడా చోటు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే అదనపు కోచ్‌ల కొనుగోలు అనివార్యంగా మారింది. ఆర్డర్ ఇచ్చిన నాటి నుంచి కేవలం 15 నెలల వ్యవధిలోనే కొత్త కోచ్‌లను సరఫరా చేస్తామని బీఈఎంఎల్ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో రద్దీని అధిగమించేందుకు నాగ్‌పూర్ మెట్రో నుంచి కొన్ని కోచ్‌ల ను లీజు కు తీసుకోవాలని ప్రయత్నించినా, సాంకేతిక కారణాలతో అది ముందుకు సాగలేదు. అయితే, ఇటీవల హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో కోచ్‌ల కొనుగోలుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. 2015లో సుమారు రూ.1800 కోట్లతో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ రొటెమ్ సంస్థ నుంచి మెట్రో కోచ్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు కొత్త కోచ్‌ల తయారీ కోసం హ్యుందాయ్ తమ సాంకేతికతను బీఈఎంఎల్‌కు బదిలీ చేసేందుకు అంగీకరించింది. దేశంలోని అనేక మెట్రో ప్రాజెక్టులకు విజయవంతంగా కోచ్‌లను సరఫరా చేసిన అనుభవం బీఈఎంఎల్‌కు ఉంది. ఈ 60 కొత్త కోచ్‌లు అందుబాటులోకి వస్తే, రద్దీ మార్గాల్లో రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడంతో పాటు ప్రయాణికులకు సీటింగ్ సామర్థ్యం కూడా పెరుగుతుంది.

# బండి సంజయ్ లక్ష్యంగా బీఆర్ఎస్ పోస్టర్లు... స్పందించిన బీజేపీ చీఫ్

మొదటిపేజీ తరువాయి.. కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ ఎలాంటి తప్పుచేయలేదని, కానీ ఆయనపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. బండి సంజయ్, బీజేపీపై రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిని, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ పైనా, బీజేపీపైనా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి బీఆర్ఎస్ రాష్ట్రమంతా పోస్టర్లు వేయించిందని విమర్శించారు. బండి సంజయ్ కుటుంబ సభ్యులు తప్పు చేస్తే న్యాయపరంగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కానీ బండి సంజయ్‌ని లక్ష్యంగా చేసుకుని తప్పుడు ప్రచారం చేయడమేమిటని ప్రశ్నించారు. బండి సంజయ్‌ని కేటీఆర్ లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో మహిళలపై నేరాలు 67 శాతం పెరిగాయని ఆరోపించారు. మహిళలపై జరిగిన అత్యాచారానికి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ బాలిక కేసులో లేదా మద్యం కేసులో మహిళ జైలుకు వెళ్ళినప్పుడు లేదా తనను ఎమ్మెల్యే వేధిస్తున్నారని ఓ మహిళా సర్పంచ్ ఫిర్యాదు చేసినప్పుడు వారు రాజీనామా చేశారా అని నిలదీశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేతకాకపోతే రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈ–కార్ రేసులో కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిశాయి కాబట్టే వారిని అరెస్టు చేయడం లేదని ఆరోపించారు.



# పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై తెలంగాణ ఓఎంసీల కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 18 : తెలంగాణలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరతపై రాష్ట్రంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీ) కీలక ప్రకటన చేశాయి. రాష్ట్రంలో ఎక్కడా ఇంధన కొరత లేదని తెలంగాణ రాష్ట్రంలోని చమురు మార్కెటింగ్ కంపెనీలు వెల్లడించాయి. సరఫరాను ఓఎంసీలు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు రాష్ట్ర కోఆర్డినేటర్ తెలిపారు. రవాణా, సరఫరా సేవలను మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ నెల మొదటి 15 రోజుల్లోనే పెట్రోల్ సరఫరాలో 14.2 శాతం, డీజిల్ సరఫరాలో 15.7 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు చమురురంగ కంపెనీలు తెలిపాయి. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గృహ అవసరాల ఎల్పీజీ సిలిండర్ల బుకింగులు తగ్గుముఖం పట్టినట్లు వెల్లడించాయి. వినియోగదారులు ఆందోళనతో ముందస్తు బుకింగ్స్ చేసుకోవద్దని కోరాయి. ఈ నెలలో 17వ తేదీ వరకు మొత్తం 20.06 లక్షల ఎల్పీజీ సిలిండర్లను డెలివరీ చేసినట్లు వెల్లడించాయి. ఈ సీజన్‌కు ఇది సాధారణమేనని, ఎస్సెమ్మెస్, మిస్డ్ కాల్, ఐవీఆర్ఎస్, ఆన్‌లైన్ వేదికల ద్వారా ఎల్పీజీ సిలిండర్లు బుక్ చేసుకోవాలని ఎల్పీజీ వినియోగదారులను కంపెనీలు ప్రోత్సహించాయి. సిలిండర్ల సరఫరాలో అక్రమాలను అరికట్టడానికి, అసలైన లబ్ధిదారులకు అందేలా చూసేందుకు ఓటీపీ ఆధారిత సిలిండర్ డెలివరీ అథెంటికేషన్ కోడ్ వ్యవస్థను అనుసరించాలని సూచిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో ఈ విధానం 95 శాతం అమలవుతున్నట్లు తెలిపాయి.

## బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక మలుపు..
# జీవితఖైదు పడే సెక్షన్ నమోదు

మొదటిపేజీ తరువాయి..
విజేత, హైదరాబాద్, మే 18 : సంచలనం సృష్టించిన పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై దర్యాప్తు అధికారులు కేసును మరింత తీవ్రతరం చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 64(2)(M) సెక్షన్‌ను అదనంగా చేర్చారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే నిందితుడికి పదేళ్లకు పైగా జైలు శిక్ష, కొన్ని సందర్భాల్లో జీవిత ఖైదు కూడా విధించే అవకాశం ఉంది. ఈ నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, కేసు నమోదు విషయంలో పోలీసులు హైడ్రామా సృష్టించారని, బలహీనమైన సెక్షన్లు నమోదు చేశారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితురాలి నుంచి వాంగ్మూలం తీసుకునే క్రమంలో పోలీసులు నిజం చెప్పకుండా ఒత్తిడి చేశారన్న విమర్శలు రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ఈ కేసుకు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే రంగంలోకి దిగిన డీసీపీ రితిరాజ్, సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు ఫైళ్లను పరిశీలించారు. పోలీసులు నమోదు చేసిన వాంగ్మూలంలో స్పష్టత లేదని గుర్తించి, దర్యాప్తును లోతుగా చేపట్టారు. మంగళవారం డీసీపీ స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి, ఆమెతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడారు. పోక్సో కేసుల దర్యాప్తు నిబంధనల ప్రకారం, ఆమె నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. బాధితురాలు చెప్పిన విషయాలకు, పోలీసులు మొదట నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేదని గ్రహించారు.బాధితురాలిపై పలుమార్లు లైంగిక దాడి జరిగిందని ఆమె వాంగ్మూలం ద్వారా తెలియడంతో ఇది అత్యంత తీవ్రమైన నేరమని డీసీపీ నిర్ధారించుకున్నారు. బాధితురాలి ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6 పరిధిలోకి వస్తాయని గుర్తించారు. దీనికి సమానమైన బీఎన్ఎస్ సెక్షన్ 64(2)(M)ను కేసులో చేర్చాలని ఆదేశించారు. ఈ సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే నిందితుడికి కనిష్ఠంగా 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, గరిష్ఠంగా జీవిత ఖైదు విధించే అవకాశం ఉంటుంది. డీసీపీ రితిరాజ్ నేతృత్వంలో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.

# నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు
## : ధర్మపురి అర్వింద్



మొదటిపేజీ తరువాయి.. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు. దేవుళ్ళకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డికి, ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఈ డ్రైనేజీ పనులు ఎప్పటికీ పూర్తికావని ఆయన కుండబద్దలు కొట్టారు. బుల్లెట్ రైల్ కారిడార్, 'ఫ్యూచర్ సిటీ' వ్యవహారాల్లో కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, గతంలో నగరాన్ని అప్‌గ్రేడ్ చేస్తానన్న కేసీఆర్‌నే నమ్మని ప్రజలు, ఇప్పుడు రేవంత్ రెడ్డి చెబుతున్న లేని ఫ్యూచర్ సిటీని అస్సలు నమ్మరని చురకలు అంటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు, జాతీయ పరిణామాలపై అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2039 వరకు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కాలేరని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డే ప్రకటించారని, దీనర్థం దేశంలో ఇంకో పదేళ్ల పాటు బీజేపీ అధికారంలోనే ఉంటుందని తెలంగాణ సీఎం ఒప్పుకున్నట్లేనని విశ్లేషించారు. రేవంత్ రెడ్డి మోసపూరిత రాజకీయ నాయకుడని... కోమటిరెడ్డి వెంకటరెడ్డి లాంటి నిజాయతీ గల నాయకుడిని తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమిస్తే బాగుంటుందని కాంగ్రెస్ అధిష్ఠానానికి అర్వింద్ సూచించారు.

## ఈనెల 30న ఆలూరు గ్రామానికి మందకృష్ణ మాదిగ రాక

విజేత, చేవెళ్ల : చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అంబేద్కర్ యువజన సంఘం ఆలూరు ఆధ్వర్యంలో మహనీయుల వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈనెల 30 వ తారీకు ఆలూరులో జరిగే మహనీయుల విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగా ,అలాగే అతిథులుగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ,చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ,మాజీ ఎమ్మెల్యే కేస్ రత్నం,ప్రముఖ రచయిత గోరేటి వెంకన్న తదితరులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల మండల పరిధిలోని అన్ని సంఘాల వారు, వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర



మంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ,చేవెళ్ల మాజీ ఉప గంగి యాదయ్య, సిపిఐ రామస్వామి, ఎమ్మార్పీఎస్ ఆలూరు గ్రామ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మహేందర్,అనంత రాములు,పేష్కరి రాజు,రమేష్,సునీల్, తలారి రాజు మోకారం రాజు కుమార్,మైసయ్య,రాజు,బిక్షపతి,బెన్నీ,ప్రశాంత్,వెంకట్ పాల్గొన్నారు.

## కందువాడ గ్రామ వాసికి విద్యారంగంలో గౌరవ డాక్టరేట్

విజేత, చేవెళ్ల : చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని కందవాడ గ్రామానికి చెందిన బాలాపూర్ చైతన్య విద్య సంస్థల డైరెక్టర్ సోలిపురం ప్రతాప రెడ్డి కి భారతీయ విద్యాభవన్ చెన్నైలో జరిగిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వారు నిర్వహించిన స్నాతకోత్సవంలో డాక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ లో గౌరవ డాక్టరేట్ పురస్కారం అందజేశారువిద్యారంగంలో ఎందరికో ఉచిత విద్యను అందిస్తూ అంకితభావంతో చేస్తున్న సేవలకు గుర్తింపుగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అమృత వల్లి, ఫౌండర్ వెంకటేశం, నరసింహ గౌడ్, రష్యా రాయబారి, థాయిలాండ్ రాయబారి, చెన్నై పోలీస్ కమిషనర్,మరియు శ్రీలంక రాయబారి వాళ్ళ చేతుల మీదుగా అందజేశారుఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరముల నుండి విద్యారంగంలో ఉంటూ అనేకమంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ విద్యార్థులను సామాజిక సేవ వైపు నడిపిస్తూ ఉన్నత చదువులకు పేదవారికి ఆర్థిక సహాయపడుతున్నందుకు ఒక గౌరవంగా గుర్తింపుగా భావిస్తూ ఈ అవార్డు నా వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాకుండా నా ప్రయాణంలో



తోడ్పడిన నా కుటుంబ సభ్యులకు నాతో పని చేస్తున్న ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నానని అన్నారు యూనివర్సిటీ పెద్దలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు

## ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి

- ప్రారంభమైన ఐకెపి వివోఏల సమ్మె
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

విజేత చేవెళ్ల : వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రారంభమైన వివోఏల సమ్మె ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారులు చంద్రశేఖర్ మాట్లాడుతూ వివోఏల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా వివిధ రూపాలలో సమస్యలను విన్నవించామని అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు వివో ఏ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వివోఏలకు అనేక హామీలు ఇచ్చిందని ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు పూర్తయిన నేటికీ ఒక్క సమస్య కూడా పరిష్కారం చేయలేదని అన్నారు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం 26 వేలు నిర్ణయిం



చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివో ఏ లను సీసీలుగా పదోన్నతి కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమాద బీమా కల్పించాలని తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఏల సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి వివో ఏ లు శంకర్ సుజాత ప్రేమలత అమృత నిర్మల సల్మా అస్రా బేగం లలిత స్వప్న హేమలత కవిత లలిత సుశీల తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ లో త్రాగునిటీ సమస్యలపై బిఆర్ఎస్ దర్న

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తీవ్ర విమర్శలు**

విజేత, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127–రంగారెడ్డి నగర్ డివిజన్, ఆదర్శ్ నగర్‌లోని జలమండలి కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ ఎల్పి విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ కాలనీల వాసులు, బస్తీ వాసులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వాసులు,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ శ్రేణులు, భారీగా పాల్గొనగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ త్రాగునీటి సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి, పాలకుల అనుభవ రాహిత్యం మరియు అవగాహన లోపం కారణంగా హైదరాబాద్ నగర ప్రజలు తీవ్ర త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ప్రజలకు 24 గంటల త్రాగునీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చి, ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దాదాపు 2000 కోట్ల రూపాయల నిధులతో కిలోమీటర్ల మేర పైప్ లైన్ నిధులతో హైదరాబాద్ నగరానికి నాడు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్రాగునీటిని అందజేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ అనాలోచిత నిర్ణయాలు, పరిపాలనా వైఫల్యాలతో రాష్ట్రాన్ని మళ్లీ కరువు పరిస్థితుల వైపు నెడుతోందని విమర్శించారు.హైదరాబాద్ నగర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ ప్రభుత్వం వివిధ ప్రాజెక్టుల ద్వారా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా అందించి ప్రజల దాహార్తిని తీర్చిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అవసరాలకు అనుగుణంగా నీటిని అందించడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.కాలనీలు, బస్తీలలో పాత మురుగునీరు వ్యవస్థ ఉండడంవల్ల సామర్థ్యానికి మించి మురుగు ప్రవహిస్తుండడంతో డ్రైనేజీ లీకై రోడ్లమీద పారుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మురుగునీటి సామర్థ్య పైప్ లైన్ లను నిర్మించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది.జిహెచ్ఎంసి పరిధిని పెంచుతూ ఔటర్ రింగ్ రోడ్డు వెలుపల ఉన్న గ్రామాలను కూడా జిహెచ్ఎంసి లో కలిపిన ప్రభుత్వం సరైన నిధులు ఇవ్వకపోవడం, గతంలో ఆర్డబ్ల్యూఎస్ శాఖ నిర్వహణలో ఉన్న త్రాగునీటి సరఫరా నేడు హెచ్ఎండబ్ల్యూఎస్ కు మారిన ఆర్డబ్ల్యూఎస్, హెచ్ఎండబ్ల్యూఎస్ శాఖల సమన్వయ లోపంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని, హైదరాబాద్ నగర ప్రజల త్రాగునీటి కష్టాలను వెంటనే పరిష్కరించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 24



గంటల త్రాగునీటి సరఫరాను అమలు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ ప్రజల త్రాగునీటి సమస్యల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే, ప్రజల పక్షాన పోరాడి వారి హక్కులను సాధించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు.జిహెచ్ఎంసి పరిధిని విస్తరిస్తూ ఔటర్ రింగ్ రోడ్ వెలుపల ఉన్న గ్రామాలను కూడా కలిపిన ఈ ముఖ్యమంత్రి, ఆయా గ్రామాలకు నీటిని సరఫరా చేసే వాటర్ వర్క్స్ బోర్డు కు మాత్రం సరిపడ నిధులు ఇవ్వలేదు.బిఆర్ఎస్ ఆద్వర్యంలో ప్రతిఆడబిడ్డ కష్టం తీర్చిన మహా నాయకులు మన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్..గడిచిన 3 ఏళ్లల్లోనే రేవంత్ సర్కార్ ఆద్వర్యంలో నీటి సరఫరా బంద్ చేసి మునపటి బిందెలతో రోడ్లపైకి వచ్చేలా చేసిన ఘనత రేవంత్ రెడ్డిదే..ఇళ్లలోని వాటర్ పైప్ లలో వాటర్ ప్రెజర్ లేదు. రేవంత్ రెడ్డి గాలీ మోటర్ లో తిరిగి గాలి మాటలు మాట్లాడంలో మాత్రం ప్రెజర్ ఉంది.ఫ్యూచర్ లేని సిటీకి ఫ్యూచర్ గురించి మాట్లాడడంపై ఉన్న శ్రద్ధ రాష్ట్ర ప్రజలకు మంచి చేయడంలో లేదు.గాలిమోటర్ లో మూటలతో డిల్లికి పోవుడు కాదు.. రిజర్వాయర్ ల చుట్టూ తిరిగి ప్రజల నీటి దప్పిక తీర్చు.కేసీఆర్ హయాంలో ఇంటింటికి త్రాగునీటిని అందించి ట్యాంకర్లను బంద్ చేయగా, నేడు రేవంత్ హయంలో నీటి ట్యాంకర్ల రోడ్డులపైకి తెచ్చింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.ప్రజలను గోస పెడ్తూ..రాష్ట్రంలో కాసుల వేట,డబ్బుల మూటలను డిల్లికి చేర్చడమే రేవంత్ ధ్యేయం..తన ఊహల నగరమైన ఫోర్త్ సిటీని చూపిస్తూ ఉన్న హైదరాబాద్ సిటీని విస్మరిస్తూ హైదరాబాద్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది ప్రభుత్వం.ప్రిన్సిపాల్ సెక్రటరీ,బోర్డ్ ఎండి తో మాట్లాడిన వాటర్ సప్లై పై చర్యలు శూన్యంగా ఉన్నది.హైదరాబాద్ ప్రజలతో పాటు కుత్బుల్లాపూర్ ప్రజలనీటి కష్టాన్ని తీర్చకపోతే జూబ్లీహిల్స్ లోని రేవంత్ రెడ్డి ఇళ్లును ముట్టడించడం ఖాయం అని హేచ్చరించారు

# విజేత రంగారెడ్డి

రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో దోస్త్ రెండవ విడత రిజిస్ట్రేషన్స్

**ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక**




విజేత, ఇబ్రహీంపట్నం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరుటకు రెండవ విడత దోస్త్ రిజిస్ట్రేషన్లు ఈనెల 25వ తేదీ వరకు ఆన్లైన్ లో చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. రాధిక తెలియజేశారు. ఇబ్రహీంపట్నం కళాశాలకు మొదటి ప్రాధాన్యత (దోస్త్ కోడ్ 12038) వెబ్ ఆప్షన్ ఇవ్వాలని తెలిపారు. ఈ కళాశాలలో బి.ఎ., బీ.కాం.(కంప్యూటర్ అప్లికేషన్స్) , బీ.ఎస్సీ,(లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్స్, డైరీ, క్రాప్ ప్రొడక్షన్) కోర్సులు ఉన్నాయని, ఈ సంవత్సరం కొత్తగా బీ.కాం.( ఫైనాన్స్) కోర్సును ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. దోస్త్ మొదటి విడతలో కళాశాలలో సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ లో సెల్ఫ్ రిపోర్ట్ ఈనెల 23 వ తేదీలోగా చేసుకోవాలని లేకుంటే సీటు పోతుందని తెలియజేశారు. ఉన్నత విద్యార్హతలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అన్ని సౌకర్యాలు కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నంలో తప్పకుండా విద్యార్థులు చేరాలని కోరారు.

## రైతులు ఎండలు ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలి

**మార్కెట్ యార్డ్ ఇన్ సందర్శించిన డిసిపి నారాయణరెడ్డి**

విజేత, ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్‌ను డీసీపీ నారాయణ రెడ్డి, ఏసీపీ శ్రీ కేపీవీ రాజు, ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మధు సోమవారం సందర్శించి మొత్తం మార్కెట్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ అగ్రికల్చరల్ ఆఫీసర్ కూడా పోలీసు అధికారులతో కలిసి మార్కెట్ యార్డ్‌ను సందర్శించినారు. డీసీపీ నారాయణ రెడ్డి రైతులతో మాట్లాడుతూ... రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి తగిన సూచనలు అందించారు. అధికారులు రైతులకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తగినంత నీరు తీసుకోవాలని, మధ్యాహ్న సమయంలో వీలైనంత వరకు ఎండలో ఎక్కువసేపు ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే రైతులు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం సంబంధిత శాఖలు వారికి అండగా ఉంటాయని భరోసా కల్పించారు. మార్కెట్ యార్డ్‌లో భద్రతా, ఇతర ఏర్పాట్లను కూడా అధికారులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇచ్చారు.



## డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్

**కంపెనీపై చర్యలు తీసుకోవాలని తండా ప్రజల విజ్ఞప్తి**

విజేత, దుండిగల్ : దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ తండా–2లో ఉన్న డంపింగ్ యార్డ్ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా స్టాండర్డ్ గ్లాస్ కంపెనీకి చెందిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తీసుకొచ్చి డంపింగ్ యార్డులో పడేస్తున్నారని తండా ప్రజలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా స్వయంగా కంపెనీ ఉద్యోగులే వచ్చి చెత్తను డంప్ చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.ఈ సమస్యపై దుండిగల్ డిప్యూటీ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డ్ కారణంగా దుర్వాసనలు, కాలుష్యం, పొగతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో చెత్తకు నిప్పు పెడుతున్నారని, దీంతో శ్వాసకోశ సమస్యలు ఎక్కువవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను అక్రమంగా పడేస్తున్న కంపెనీపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే డంపింగ్ యార్డ్‌ను తండా ప్రాంతం నుంచి పూర్తిగా తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని తండా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను పట్టించుకోకపోతే త్వరలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నారు.





విజేత
వరంగల్
వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం

# నల్లబెల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత - బాధిత కుటుంబానికి అండగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి




విజేత, నల్లబెల : అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ప్రసాద్. కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నల్లబెల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ చరణ్ సింగ్ అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బత్తిని మల్లయ్య, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, భూస కుమారస్వామి, సామల దేవేందర్, బొౖరా యెసబ్ భాస్కర్, సారంగం తదితరులు పాల్గొన్నారు. వారు ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా మాలోత్ చరణ్ సింగ్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనేక పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతోందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ప్రజలకు పెద్ద సహాయంగా నిలుస్తోందని తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని చెప్పారు. కార్యక్రమం సాదాసీదాగా జరిగినప్పటికీ నాయకులు, కార్యకర్తల పాల్గొనడంతో ఆత్మీయ వాతావరణం నెలకొంది.

## మెడికల్ షాపుల బందుకు సహకరించండి ఎమ్మార్వో, ఎస్ఐకి వినతిపత్రం అందించిన యజమానులు..




విజేత : మొగుళ్ళపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మెడికల్ షాపుల యజమానుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత క్రెమిస్ట్ లు , డ్రగ్గిస్టుల సంఘం పిలుపు మేరకు ఈనెల 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపుల బందుకు ప్రభుత్వ అధికారులు రాజకీయ పార్టీల లీడర్లు ప్రజాప్రతినిధులు అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మెడికల్ షాపుల యజమానుల సంఘం మండల కమిటీ కోరారు. ఈ సందర్భంగా సోమవారం తహసిల్దార్ జాలి సునీత, ఎస్సై ముప్పు సురేష్ ను మెడికల్ షాప్ యజమానుల సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించి బందుకు సహకరించాలని కోరారు. ఈ ఫార్మసీ విధానం కార్పొరేట్ కంపెనీల అడ్డగోలు డిస్కౌంట్ ల ద్వారా మెడికల్ షాపుల యజమానులు నష్టపోతున్నారని, వీటివల్ల ప్రజలకు నాణ్యమైన మందులు అందించలేక పోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పొతంగల్ జనార్ధన్, ప్రధాన కార్యదర్శి దోమకుంట్ల రమేష్, కోశాధికారి శ్రీనివాస్, సభ్యులు జనార్ధన్, నరసింహారాములు, మంత్రి బాబు, బూర రాజకుమార్, తిరుపతి, శ్రీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలి - జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్‌కు ఏఐటీయూసీ వినతి


గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సంఘం
నల్లబెల్లి మండలం -వరంగల్ జిల్లా
18-05-2026
శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ వరంగల్ గారికి నమస్కారములు
ఆర్యా!
నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిమి తమతో చేయు మనవి ఏమనగా!
మేము గత కొన్ని దశాబ్దాలుగా వివిధ గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య సిబ్బందిగా పనిచేస్తున్నాం. ప్రస్తుతము ఆన్లైన్ సిబ్బందికి నెలకు 9500 చొప్పున మరియు ఆఫ్లైన్ సిబ్బందికి 5000 రూపాయల నుంచి గ్రామపంచాయతీలలో జీతాలు ఇస్తున్నారు.
పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మాకు ఈ వేతనాలు ఏ మూలకు సరిపోవడం లేదు. విధి నిర్వహణలో ఏదైనా ప్రమాదం జరిగినా మాకు ప్రభుత్వం నుండి వైద్య ఖర్చులు గాని విశ్రాంతి సెలవులు గాని విశ్రాంతి సమయంలో జీతాలు ఇవ్వడం కాని ఇవ్వకపోవడం వలన మేము మరింత అప్పుల ఊబిలోకి దిగబడవలసిన పరిస్థితి ఏర్పడింది
పండుగల సమయంలో జాతర సమయంలో అదనపు శ్రమ చేస్తున్న మాకు అదనపు వేతనం అందడం లేదు. మా మండలంలో ఆదివారం సెలవు కూడా కొన్ని గ్రామపంచాయతీలలో ఇవ్వడం లేదు.
కావున దయచేసి గ్రామపంచాయతీలలో పని చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని (మల్టీపర్పస్ వర్కర్స్) గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్టాలను వర్తింప చేస్తూ మినిమం వేజెస్ ప్రకారం 21 వేల రూపాయల జీతాలను అందిస్తూ, అదనపు పనులకు అదనపు వేతనాలను, ప్రమాదాలు జరిగిన ఎడల విశ్రాంతి సమయంలో జీతాలు చెల్లించేలాగా దానికి అవసరమైన వైద్య ఖర్చులు గ్రామపంచాయతీలు లేదా రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు చట్టపరమైన రక్షణలు కల్పించడానికి తగు చర్యలు తీసుకొనుటకు సంబంధిత శాఖకు మరియు ప్రభుత్వానికి సిఫారసు చేయగలరని ప్రార్థన
ఇట్లు
తమ విధేయులు
పేజీ నెం 2



విజేత, నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తించి కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది సంఘం నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో గారికి, లేబర్ కమిషనర్ కార్యాలయ అధికారికి వినతి పత్రాలు సమర్పించారు.గ్రామపంచాయతీల్లో ఆన్‌లైన్ పారిశుద్ధ్య సిబ్బందిగా (ఎంపీడబ్ల్యూ) పనిచేస్తున్న వారికి కేవలం రూ.9,500 గౌరవ వేతనం మాత్రమే ఇస్తుండగా, ఆఫ్‌లైన్ సిబ్బందికి రూ.5,000 నుంచి రూ.7,000 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని నాయకులు తెలిపారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఈ వేతనాలు ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విధి నిర్వహణలో ప్రమాదాలు జరిగినప్పుడు వైద్య ఖర్చులు, విశ్రాంతి సెలవులు, విశ్రాంతి సమయంలో జీతభత్యాలు వంటి సౌకర్యాలు లేకపోవడంతో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పండుగలు, జాతరల సమయంలో అదనపు శ్రమ చేస్తున్నప్పటికీ అదనపు వేతనం అందడం లేదని, కొన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం సెలవు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. మండల కేంద్రం నల్లబెల్లి గ్రామపంచాయతీలో ఇద్దరు ఆన్‌లైన్ కార్మికులకు తీర్మానం లేదనే కారణంతో కేవలం రూ.7 వేలే చెల్లిస్తున్నారని తెలిపారు. అనేక గ్రామపంచాయతీల్లో నెలల తరబడి వేతనాలు కూడా అందడం లేదని వాపోయారు.గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని కార్మికులుగా గుర్తిస్తూ కార్మిక చట్టాలను అమలు చేసి, కనీస వేతనాల ప్రకారం నెలకు రూ.21 వేల జీతం చెల్లించాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని, ప్రమాదాలు జరిగినప్పుడు వైద్య ఖర్చులు మరియు విశ్రాంతి సమయంలో జీతాలు చెల్లించేలా చట్టపరమైన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వారు జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామితో పాటు సంఘం నాయకులు మామిడిపల్లి సంపత్, శనిగరం చిరంజీవి, మామిడిపల్లి రవి, దండెం రాజు, అంబి రాజు, జన్ను సుదర్శన్, కొత్తపల్లి సదయ్య, పి.యశోద, జి.స్వప్న, ఎం.సునీత, ఎం.సాంబయ్య, లోనే లింగయ్య, ఎం.భద్రయ్య, రమా, బి.సాంబయ్య, దిలీప్, కనకం కోర్నేలు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'

## యూరియా అధిక వినియోగం తగ్గించాలి - శాస్త్రవేత్తల సూచన



విజేత, నల్లబెల : మండలం మేడిపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగంపై శాస్త్రవేత్తలు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. డి. వీరన్న మాట్లాడుతూ.. రైతులు అవసరానికి మించి యూరియా వినియోగం చేయడం వల్ల భూమి సారవంతత దెబ్బతింటుందని తెలిపారు. సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా మంచి దిగుబడులతో పాటు నేల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారి బి. రజిత మాట్లాడుతూ.. రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, నీటి ఆదా పద్ధతులను అమలు చేయాలని సూచించారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే లాభదాయక వ్యవసాయం సాధ్యమవుతుందని వివరించారు.అదేవిధంగా చీడపీడల నివారణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారించాలని శాస్త్రవేత్తలు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ. సమ్మయ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఈ. హర్షిత, ఎస్. రూప, ఏఈఓ బి. మహేందర్‌తో పాటు గ్రామానికి చెందిన రైతులు పాల్గొని పలు వ్యవసాయ అంశాలపై శాస్త్రవేత్తలను ప్రశ్నించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# రెండేళ్ల చిన్నారికి బ్రెయిన్ ఫీవర్, లక్షల్లో చికిత్స అర్థిక స్తోమత లేని నిరుపేద కుటుంబం


## - దాతల సాయం కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు



విజేత,కమాలాపూర్ : కమాలాపూర్ మండల కేంద్రనికి చేందిన పుల్ల సంధ్య వెంకటేష్ దంపతుల కుమారుడు కన్నవారికి పురిటి శోకం మిగిలింది. కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కన్న కొడుకు ప్రాణాంతక వ్యాధితో ఆసుపత్రి బెడ్‌పై కొట్టుమిట్టాడుతుంటే, ఆ తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. పుల్ల సంధ్య వెంకటేష్ దంపతుల రెండేళ్ల కుమారుడు వేదాన్ష్ గత కొన్ని రోజులుగా తీవ్రమైన బ్రెయిన్ ఫీవర్ (మెదడు వాపు వ్యాధి) బారిన పడ్డాడు. జ్వరం తీవ్రత ఎక్కువ కావడంతో మెదడు పనితీరు మందగించింది. పరీక్షలు నిర్వహించిన వైద్యులు బాబు మెదడులో చీము చేరిందని, అలాగే రక్తం గడ్డకట్టిందని నిర్ధారించారు. బాబు ప్రాణాలను కాపాడటానికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాలని, ఇందుకు సుమారుగా రూ. ఇరవై ఐదు లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు వెల్లడించారు. అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోలేక ఆ పేద కుటుంబం అల్లాడిపోతోంది. ఇప్పటికే బాబు వైద్యం కోసం తమకున్న కొద్దిపాటి భూమిని అమ్మి, తెలిసిన వారి దగ్గర అప్పులు చేసి సుమారుగా రూ. పది లక్షల వరకు ఆసుపత్రి బిల్లులు చెల్లించారు. నిరుపేద కుటుంబం కావడంతో, ఆపరేషన్‌కు అవసరమైన మిగతా రూ. పదిహేను లక్షలు ఎలా సమకూర్చుకోవాలో తెలియక తలలు పట్టుకున్నారు.

**కన్నతల్లిదండ్రుల ఆవేదన:**

"మా చిన్నారి కళ్లముందే నరకం అనుభవిస్తున్నాడు. ఉన్నదంతా అమ్మి వైద్యం చేయించాం. ఇంకా రూ. పదిహేను లక్షలు కావాలంటున్నారు.. అంత డబ్బు తెచ్చే స్తోమత మాకు లేదు. దాతలు ఎవరైనా మానవత్వంతో స్పందించి మా బాబును కాపాడాలి" అని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమై వేడుకుంటున్నారు. చిన్నారి వేదాన్ష్ ప్రాణాలు నిలపడానికి ప్రతి ఒక్కరూ తమకు తోచిన ఆర్థిక సహాయం అందించలని వేడుకుంటున్నారు. ఫోన్ పే / గూగుల్ పే నంబర్లు: 967610710 , 8499053023బ్యాంక్ ఖాతా నంబర్ ఖాతా నెం 328302010008039, IFSC కోడ్: UBIN0532835 కమలాపూర్ యూనియన్ బ్యాంక్ ఇండియా, సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ 9676105710 , మీరు రూపాయి ఇచ్చినా ఆ చిన్నారి ప్రాణాన్ని నిలబెట్టడానికి ఉపయోగ ప డుతుంద ని సోషల్ మిడియా వేదికలో పోస్టు పేట్టి ఫండ్ రైజింగి చేస్తు న ్నట్లుతెలిపారు. కుటుంబానికి అండగా నిలవండి పలు సోషల్ మీడియా వేదిక లల్లో పోస్టు పెడుతున్నా యువకులు..



విజేత
కరీంనగర్
కరీంనగర్ , పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

# చొప్పదండి మున్సిపాలిటీలో బీజేపీ పాత్రపై రాజకీయ చర్చ

- అభివృద్ధి పనుల నాణ్యతపై మౌనం ఎందుకని స్థానికుల ప్రశ్న
- బాధ్యతాయుత ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందా? ప్రజల్లో అనుమానాలు




విజేత, చొప్పదండి: చొప్పదండి మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నుంచి ముగ్గురు సభ్యులు కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు. 3వ వార్డు, 8వ వార్డు,13వ వార్డులలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు.పట్టణ ప్రజలు బీజేపీపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించారు. బీజేపీ అభ్యర్థులుగా గెలిచినవారు పట్టణ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా అధికార పార్టీ ఇచ్చే విందులకు హాజరవ్వడం చూస్తూ ఉంటే నిజంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారా?లేక అధికార పార్టీతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారా? అనే చర్చ స్థానికంగాసాగుతోంది.ముఖ్యంగా సెంట్రల్ లైటింగ్,రోడ్డు వెడల్పు వంటి అభివృద్ధి పనుల నాణ్యతపై బీజేపీ నాయకత్వం ప్రశ్నలు లేవనెత్తకపోవడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు,ఇతర సెంట్రల్ స్కీమ్ పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాటిపై బీజేపీ నుంచి గట్టిగా స్పందన కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అధికార పార్టీపై ఒత్తిడి తీసుకురావడంలో బీజేపీ విఫలమవుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి ఇక మరోవైపు, అభివృద్ధి పనులకు సహకరించడం తప్పు కాదు. అవసరమైతే ప్రశ్నిస్తాం అని బీజేపీ వర్గాలు చెబుతున్నట్లు సమాచారం. అయితే ప్రజలు మాత్రం "నాణ్యత లేని పనులపై ఎప్పుడు స్పందిస్తారు?" అని అలాగే రైతు సమస్యలపై కూడా స్పందించకుండా ఉండడం చూసి బిజెపి పట్టణ నాయకత్వం ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నిస్తున్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



విజేత, కరీంనగర్ : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో వేసవి సెలవులు మరియు సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ భారీగా నెలకొందికోరిన కోర్కెలను కొంగు బంగారంగా తీర్చే రాజన్న–భీమన్న అనే విశ్వాసంతో తెలంగాణ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు ఆలయానికి తరలివచ్చారు కాలేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం సరస్వతి నది అంత్య పుష్కరాలు సమ్మక్క సారలమ్మ జాతర అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం మరియు శ్రీశైలం దేవస్థానం వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు వేములవాడకు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న ఆనవాయితీగా భక్తులు భావిస్తున్నారుఉద్యోగాలు విదేశీ అవకాశాలు సంతానప్రాప్తి నూతన దంపతుల శుభజీవితం కుటుంబ సౌఖ్యం వంటి కోరికలు స్వామివారిని ప్రార్థిస్తే నెరవేరుతాయని భక్తుల విశ్వాసం కోరికలు తీరిన అనంతరం భక్తులు తలనీలాలు, కోడెమొక్కులు రుద్రాభిషేకాలు అన్నపూజలు నిత్య కళ్యాణాలు చండీ హోమాలు సత్యనారాయణ స్వామి వ్రతాలు, మహాలింగార్చనలు, ఆకుల పూజలు తదితర మొక్కులు చెల్లిస్తున్నారు. అలాగే స్వామివారిపై విశ్వాసమున్న భక్తులు ఆలయ నిర్మాణం మరియు అభివృద్ధికి తమ వంతు సహాయంగా విరాళాలు కూడా సమర్పిస్తున్నారు.భక్తులు స్వామివారికి తులాభారంగా బెల్లం చక్కెర మరియు ఇతర నైవేద్యాలను సమర్పిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిత్య అన్నదాన సత్రంలో ఉదయం 6 గంటల నుండి 10:30 గంటల వరకు అన్నసత్ర టికెట్లు ఆలయ ప్రచార శాఖలో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. స్వామివారి నివేదన అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతోంది.సోమవారం సందర్భంగా భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు అతి శీఘ్ర దర్శనం శీఘ్ర దర్శనం ఉచిత దర్శనం అభిషేక టికెట్ల కౌంటర్లు అద్దె కోడెల విభాగం తదితర ప్రాంతాలను స్వయంగా పరిశీలించి భక్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో డీఈఓ భాస్కర శర్మ ఆలయ ఏఈఓ జి. శ్రావణ్ ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడోలెసెంట్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు

- ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వైద్య శిబిరం
- అనీమియా, మెన్స్ట్రువల్ హైజీన్‌పై అవగాహన కార్యక్రమం



విజేత, చొప్పదండి : చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అడోలెసెంట్ బాలికలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యుల పిల్లలు,15 నుంచి 18 సంవత్సరాల యువతులకు ఈ పరీక్షలు చేపట్టారు.ఈ శిబిరంలో డయాబెటిస్ మెల్లిటస్, రక్తహీనత (అనీమియా) నిర్ధారణ పరీక్షలు,బి ఎమ్ ఐ , రక్త పరీక్షలు నిర్వహించారు.అనీమియాను ఎలా ఎదుర్కోవాలి, మెన్స్ట్రువల్ హైజీన్ (రుతుస్రావ పరిశుభ్రత), వ్యక్తిగత శుభ్రతపై వైద్య సిబ్బంది విద్యార్థులకు పట్టణ ప్రజలకుఅవగాహన కల్పించారు.కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీకీర్తన,డాక్టర్ సురేందర్, పురపాలక సంఘం వైస్ చైర్‌పర్సన్ మానస గంగయ్య గౌడ్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి, పర్యవేక్షకురాలు జి. శ్రీదేవి, పర్యవేక్షకులు జాకీర్ హుస్సేన్‌తో పాటు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వైద్యాధికారులు తెలిపారు

# యోగా ఫిట్నెస్ వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత





విజేత, మహేశ్వరం : మహేశ్వరం పరిధిలోని జిల్లా గ్రంథాలయ సంస్థ మహేశ్వరం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా మహేశ్వరం గ్రామ పరిధిలో సర్పంచ్ మునగపాటి నవీన్,అధ్వర్యంలో "ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ – 2K మారథాన్ శారీరక సాక్షరత" కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రములో మహేశ్వరం నుండి సిరిగిరిపురం గెట్ వరకు 3K రన్ నందు అత్యదిక సంఖ్యలో యువత మరియు పెద్దలు పాల్గొనడం జరిగింది. అనంతరం శ్రీ శ్రీ రాజరాజేశ్వరి శివగంగా ఆలయ ప్రాంగణంలో యోగా కార్యక్రమాల యందు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా. రవీందర్ రెడ్డి, ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి హాజరు కావడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు యువకులు అందరూ కూడా శరీరకముగా మానసికముగా ఆరోగ్యముగా ఉండడానికి వ్యాయామాలు క్రీడల యందు పాల్గొని తమ యొక్క ఫిట్నెస్ ను కొనసాగించుటకు రోజువారిగా పాల్గొనాలని తెలియజేశారు. మరియు ప్రతి ఒక్కరూ యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత ఉల్లాసంగా ఉండడంతో పాటు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎంతో దోహదపడుతుందని తెలుపుతూ ప్రతి ఒక్కరూ ఇట్టి కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపినారు. ఇట్టి మహేశ్వరం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ జొరల రమేశ్ , వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టమ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, కర్రోల్ల చంద్రయ్య ముధిరాజ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రోల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాకి ఈశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, బంగరి గల్ల లాజర్ మరియు మహేశ్వరం గ్రామ పంచాయతి కార్యదర్శి పాల్గొనరు,

# అంబేద్కర్ చౌరస్థలో ఉద్రిక్తత



విజేత, కరీంనగర్ : కరీంనగర్ సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్థలో బండి సంజయ్ ను కేంద్ర సహాయ మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలనీ నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ అనుచరులు వారిపై దాడికి దిగారు బండి సంజయ్ కుమారుడు పోక్సో కేసులో నిందితుడిగా ఉండడం వల్ల బాధితురాలికి న్యాయం జరగదని బిఆర్ఎస్ శ్రేణులు ఆరోపించారు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నాయకులపై దాడి చేయడంతో ఇరువర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుని ఉద్రిక్తంగా మారింది

# పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి మహిళా కాంగ్రెస్ నిరసన ర్యాలీ



విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి నేతృత్వంలో మహిళ కాంగ్రెస్ నాయకులు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించాలని కోరుతూ కరీంనగర్ డైరీ పెట్రోల్ బంక్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు అనంతరం జరిగిన సమావేశంలో 2023 సెప్టెంబర్ లో పార్లమెంట్లో ఏకగ్రీవంగా ఆమోదించిన నారీ శక్తివందన్ అధినియం 2023 ను వెంటనే అమలు చేయాలని 33% మహిళా రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ ఓబిసి మహిళలకు సబ్ కోట కల్పించాలని సత్య ప్రసన్న రెడ్డి డిమాండ్ చేశారు

# క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ, కార్యకర్తల సమావేశం



విజేత చొప్పదండి : చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసారు .అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నూతన మండల, పట్టణ అధ్యక్షుల ఎన్నికకై అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్స్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి,గుర్రం రాజేందర్ రెడ్డి,పిట్టల వెంకటేష్, సర్పంచులు చొక్కళ్ల తిరుపతి, మాచర్ల జగన్,బద్దెన పల్లి సతీష్, పెద్దెల్లి సురేష్,ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు మునిగాల చందు, సుధాకర్ గౌడ్,గుర్రం రమేష్, కడారి శంకర్,మహేశుని మల్లేశం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ రాజీనామా చేయాలి - బిఆర్ఎస్ ధర్నా





విజేత, కరీంనగర్ : కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో జరిగింది కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరధ్ కేసు విచారణ సజావుగా సాగాలంటే ఆయన వెంటనే రాజీనామా చేయాలని కరీంనగర్ వరంగల్ జాతీయ రహదారిపై బైఠాయించారు బండి సంజయ్ రాజీనామా చేయాలని సీఎం డాం డాం అండ్ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

విజేత
ఖమ్మం
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# సూపర్ లగ్జరీ చార్జీతో లహరి

## నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులో ప్రయాణం

### - సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ






విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి నుండి హైదరాబాద్‌కు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం లహరి నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సును ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.సత్తుపల్లి నుండి హైదరాబాద్‌కు 8885 సర్వీస్ నెంబర్‌తో రాత్రి 11:15 గంటలకు బస్సు బయలుదేరుతుందని తెలిపారు. అలాగే హైదరాబాద్ బీహెచ్‌ఈఎల్ నుండి సత్తుపల్లికి 8886 సర్వీస్ నెంబర్‌తో రాత్రి 9 గంటలకు బస్సు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ లహరి నాన్ ఏసీ స్లీపర్ కమ్ సీటర్ బస్సులో సూపర్ లగ్జరీ చార్జీతో ప్రయాణించవచ్చని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.అదేవిధంగా వేసవి కాలంలో ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి–బీహెచ్‌ఈఎల్ మధ్య ఏసీ రాజధాని బస్సులను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చల్లగా, సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.సత్తుపల్లి నుండి బీహెచ్‌ఈఎల్‌కు ఉదయం 7:45, 9:15, 10:00 గంటలకు, రాత్రి 9:00, 9:45, 10:30 గంటలకు ఏసీ బస్సులు నడుస్తాయని తెలిపారు. అలాగే బీహెచ్‌ఈఎల్ నుండి సత్తుపల్లికి ఉదయం 8:00, 9:00, 10:00 గంటలకు, రాత్రి 9:00, 10:00, 11:00 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ కోరారు.

# కేంద్రం పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి : సిపిఐ



విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి రింగ్ సెంటర్‌లో సిపిఐ సత్తుపల్లి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని విమర్శించారు.ధరల పెరుగుదల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు కూడా విపరీతంగా పెరిగి పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పెంచిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు పొదుపు చర్యలపై మాట్లాడిన ప్రధాని, ఎన్నికల ఫలితాల అనంతరం ప్రజలపై అదనపు భారం మోపారని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు భారీ రాయితీలు ఇస్తూ, సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోగు, సత్తుపల్లి పట్టణ సహాయ కార్యదర్శి పాలకుర్తి వీరయ్య, టౌన్ కమిటీ నాయకులు కోలేటి వెంకటేశ్వరరావు, ఆటో యూనియన్ అధ్యక్షులు చెరుకు కేశవరావు, ఎస్.కె. లాల్ మహమ్మద్, ప్రభాకర్, కృష్ణ, దయామణి, మరియమ్మ, శాంతమ్మ, లక్ష్మీ, జ్యోతి, వెంకటమ్మ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రియ ఎరువులు వాడి నేలతల్లి ఆరోగ్యం కాపాడాలి

- డా. జె. హేమంత కుమార్...
- మార్కెట్లో గిరాకి ఉన్న వరి రకాల మాత్రమే సాగు చేయాలి...డా. ఎ. శ్రీజన్..




విజేత, సత్తుపల్లి : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ మరియు డా. ఎ. శ్రీజన్ సత్తుపల్లి మండలంలోని సిద్ధారం గ్రామంలో సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జై హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసినమేరకుఎరువులయాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, రాబోయేవానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగు సూచనలు అందించారు.రైతులు పంటమార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు.ఆయిల్ పామ్ పంట సాగు మరియు అంతర పంటలు చీడపీడల గురించి వివరించి రైతుల సందేహాలకు తగిన పరిష్కారాలు తెలిపారు.డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతోపాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ అధికారి వై. శ్రీనివాస రావు, సిద్ధారం సర్పంచ్ టి. మధు, వ్యవసాయ విస్తరణాధికారి ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సత్తుపల్లిలో హస్తకళల కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### - పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్





విజేత, సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని మహిళలకు కుట్టుమిషన్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రోహనా బేగం కమల్ పాషా, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న ములకలపల్లి మండలంలో మెడికల్ షాపుల బంద్

- ఈ-ఫార్మసీ'కి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసన



విజేత, ములకలపల్లి : ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త ఒక్కరోజు మెడికల్ షాపుల బంద్‌ను నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసోసియేషన్ పిలుపుతో పాటు పాల్వంచ యూనిట్ కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సూచనల మేరకు ములకలపల్లి మండలంలో కూడా ఈనెల 20న మెడికల్ షాపులను పూర్తిగా మూసివేసి నిరసన తెలపనున్నారు.ఈ బంద్‌ను విజయవంతం చేసేందుకు మరియు తమ నిరసనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతూ ములకలపల్లి మండల కెమిస్ట్స్ సభ్యులందరూ కలిసి స్థానిక ఎమ్మార్వోకు , అలాగే ఎస్ఐ కి సోమవారం ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. బంద్ నిర్వహించే రోజున రోగులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు, అత్యవసర ప్రాణరక్షక మందులను అందుబాటులో ఉంచేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా తెలిపారు. కావున మండల ప్రజలు, రోగులు ఈ బంద్ విషయాలను గమనించి సహకరించవలసిందిగా కోరారు.కార్యక్రమంలో సీనియర్ కెమిస్ట్ వేణు బుజ్జి పాషా సుబ్రహ్మణ్యం నాగరాజు . రఫీ చిన్నారావు మహేష్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

# ములకలపల్లిలో పేకాట స్థావరంపై దాడి

- ముగ్గురు వ్యక్తులు అదుపులోకి, నగదు స్వాధీనం




విజేత, ములకలపల్లి : మండల పరిధిలోని రాజుపేట గ్రామ శివారులో రహస్యంగా నిర్వహిస్తున్న ఒక పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకున్నట్లు ములకలపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) మధు ప్రసాద్ తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం... రాజుపేట శివారులో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకుని చుట్టుముట్టారు. ఈ దాడిలో ముగ్గురిని పట్టుకోగా, మరో ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి అక్కడి నుంచి పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న వారి నుంచి రూ. 3,300 ల నగదు, మూడు మొబైల్ ఫోన్లు, మరియు ఒక మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధు ప్రసాద్ వెల్లడించారు.

విజేత
మెదక్
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

# అలియాబాద్, కంది గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్, ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్

**- ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు పలు సూచనలు**

విజేత, సంగారెడ్డి ప్రతినిధి : కొండాపూర్ మండలం అలియాబాద్, కంది గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఎఎస్, మరియు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్, సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు అండగా నిలుస్తూ అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా పరమైన ఏర్పాట్లకు సిద్ధంగా ఉన్నామని ఎస్పీ తెలిపారు. అవసరాన్ని బట్టి రవాణా వాహనాలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ధాన్యాన్ని అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలో విక్రయించకుండా చెక్ పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలు పరిరక్షించడంతో పాటు రైతుల ప్రయోజనాలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.





# ఎస్ఐహెచ్ఎంకు పూర్వ వైభవం తీసుకువస్తాం - మంత్రి జూపల్లి కృష్ణారావు

- **జహీరాబాద్‌లో ఘనంగా పర్యాటక వారోత్సవాలు**
- **బేకరీ కోర్సులు, నిథమ్ లో బీబీఏ, ఎంబీఏ అడ్మిషన్ల ప్రారంభం**
- **పేద విద్యార్థులకు స్టైఫండ్ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి**





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి జహీరాబాద్‌లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ.5 కోట్లు మంజూరు చేయనున్నట్లు పర్యాటక, సాంస్కృతిక, అబ్కారీ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా నిర్వహించిన పర్యాటక వారోత్సవాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ, కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి ప్రారంభించారు. వీటితో పాటు నిథమ్ (NITHM) విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ, ఎంబీఏ కోర్సుల అడ్మిషన్లను లాంఛనంగా ప్రారంభించడంతో పాటు, పర్యాటక శాఖ రూపొందించిన 'టూరిస్ట్ గైడ్' పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**గ్రామీణ యువతకు స్వయం ఉపాధే ధ్యేయం**

అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎంను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి, వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో, ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. యువత ఈ అవకాశాలను అందుకోవడానికి పర్యాటక, ఆతిథ్య (హాస్పిటాలిటీ) రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, విదేశీ భాషలను కూడా నేర్చుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా, మార్కెట్‌లో ప్రస్తుతం డిమాండ్ ఉన్న ఆధునిక కోర్సులను కరిక్యులమ్‌లో చేర్చాలని నిథమ్ డైరెక్టర్ వెంకటరమణను మంత్రి ఆదేశించారు. పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నిథమ్ డైరెక్టర్ వెంకటరమణ, మాజీమంత్రి చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ లు,తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ కార్మికుల రేట్లు పెంచాలి

- **మర్కుక్ మండల కేంద్రంలో దీక్ష, వంటావార్పుకు నిర్ణయం**
- **కాంట్రాక్టర్లు, ఇంటి యజమానులు సహకరించాలని యూనియన్ విజ్ఞప్తి**



విజేత, గజ్వేల్ : సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల సెంట్రింగ్ యూనియన్ సభ్యులు సోమవారం రోజు మండల కేంద్రంలోని సెంట్రింగ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు.ప్రస్తుతం ఐరన్ ధరలు విపరీతంగా పెరగడంతో సెంట్రింగ్ పనులు చేయడం కార్మికులకు భారంగా మారిందని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా సెంట్రింగ్ కార్మికుల రేట్లు కూడా పెంచాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో కార్మికుల సమస్యలను ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలో ఒకరోజు దీక్షతో పాటు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పలు కాంట్రాక్టర్లు,ఇంటి యజమానులు తాపీ కార్మికులు సహకరించాలని యూనియన్ నాయకులు కోరారు.ఈ సమావేశంలో బీఎన్ ఆర్ కే ఎస్ మర్కూక్ మండల అధ్యక్షులు అంకిరెడ్డిపల్లి నరసింహులు మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని రేట్లు పెంచడం అత్యవసరమన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు కొంతం కిషన్, సభ్యులు డి. బాబు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

- **మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి గ్రామ స్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి**



విజేత, గజ్వేల్ : ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల సర్పంచ్ ల పోరం కార్యదర్శి గ్రామస్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో సోమవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఎర్రవల్లి గ్రామానికి చెందిన చెనరాజ్ నర్సింలుకు 30,000రూపాయలు చందా అభికి 9000 రూపాయలు సలేంద్రం వంశీకి 24500 రూపాయలు సలేంద్రం సాయి తేజకు 51000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కుల రూపంలో విడుదలైన చెక్కులను మండల సర్పంచ్ ల పోరం ప్రధాన కార్యదర్శి గ్రామస్థానిక సర్పంచ్ కవిత రాం మోహన్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోదా ఆంజనేయులు ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ వార్డు మెంబర్లు శ్రీశైలం యాదవ్ నాయకులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి - టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి





విజేత, సంగారెడ్డి ప్రతినిధి : ఆత్మస్థైర్యం తో పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ఎంతో మంది దివ్యాంగులు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని టీజీఐఐ సీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని సంజీవ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాశాఖ సమగ్ర శిక్ష , ALMICO ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వినికిడి పరికరాలను , వీల్ చైర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నిర్మలా జగ్గారెడ్డి సూచించారు.ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు సంగీతా మహేష్, యశోద , విద్యాశాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# 20న మెడికల్ షాపులు బంద్

- **ఆన్ లైన్ మందుల అమ్మకాలను నిషేధించాలి**
- **తహశీల్దార్ కు మెమోరాండం సమర్పించిన కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టఅసోసియేషన్ ప్రతినిధులు**





విజేత,పాపన్నపేట : అఖిలభారత డ్రగ్గిస్ట్ మరియు కెమిస్ట్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈనెల 20 వ తేదీన 12 లక్షలకు పైగా మెడికల్ షాపులు బందు పాటిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.కార్పొరేట్ కంపెనీల అండదండలతో నడుస్తున్న ఆన్లైన్ ఫార్మసీలు బారి డిస్కౌంట్ ఇస్తూ సాంప్రదాయ మెడికల్ షాపులకు నష్టం కలిగిస్తున్నాయని తెలిపారు. ఆన్లైన్ మందుల అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ ల బందుకు అఖిల భారత కెమిస్ట్ర అండ్ డ్రగ్గిస్ట అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు బందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాపన్నపేట, టేక్మాల్ మెడికల్ షాప్ అసోసియేషన్ నాయకులు తహసీల్దార్, ఎస్సై లకు మెమోరండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు గజవాడ రాజేశ్వర్, కార్యదర్శి బెజుగం విటలేశ్వర్, కోశాధికారి సాయిలు, అసోసియేషన్ నాయకులు రాజేశ్వర్, రామకృష్ణ, ఈశ్వర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విజేత
నల్గొండ
నల్గొండ, సూర్యపేట, యాదాద్రి భువనగిరి

## కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా పలు చెరువులు నింపేందుకు ప్రణాళికలు



విజేత, తుర్కపల్లి : తుర్కపల్లి మండలంలోని కొండాపురం గ్రామం నుండి వెళ్తున్న కొండ పోచమ్మ సాగర్ కాల్వను సోమవారం నీటిపారుదల శాఖ డీఈ నాగరాజు, ఏఈ లావణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపురం గ్రామం నుండి తిరుమలపురం ,వీరారెడ్డిపల్లి గ్రామాల చెరువులను కాలువల ద్వారా నీటిని నింపేందుకు శాశ్వత ప్రణాళికలను తయారు చేసి చెరువులను నీటితో నింపి ఇక్కడి ప్రాంతానికి రైతులకు సాగునీటిని అందించేందుకు శాశ్వత ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రవికాంత్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**- రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం**

విజేత, ఇబ్రహీంపట్నం : రంగారెడ్డి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎం., డీసీఎస్ఓ, డీఆర్డీఓ, డీఎంఓ, డీఎల్ఎంఓ, డీసీఓ, రైస్ మిల్లర్లు హాజరయ్యారు. జిల్లాలో 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. ఇప్పటి వరకు 37 పీపీసీ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేయడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు (తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని సూచించారు. అలాగే మిల్లుల వద్ద ఏ వాహనం కూడా ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



విజేత, జయశంకర్ భూపాలపల్లి : భూపాలపల్లి మండలంలోని ఎస్.ఎం. కొత్తపల్లి గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే వరి ధాన్యాన్ని తేమ శాతం (మాయిశ్చర్) వచ్చిన వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ఇన్‌చార్జ్‌కు సూచించారు. అలాగే రైతులకు ఎలాంటి కోతలు లేకుండా అధికారులు పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని ఆదేశించారు.వానాకాలం ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో రైతులకు అవసరమైన పరదాలను ప్యాక్స్ ద్వారా అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, భూపాలపల్లి ప్యాక్స్ చైర్మన్, సీఈఓ, ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ




విజేత, మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం భాగంగాఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ : మారథాన్ & ఫిజికల్ లిటరసీయువతలో ఆరోగ్య చైతన్యం, క్రీడాస్ఫూర్తి, శారీరక దృఢత్వం మరియు జట్టు భావన పెంపొందించుటకు నిర్వహించబడుతున్న ప్రత్యేక కార్యక్రమానికి గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు మరియు క్రీడాభిమానులు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి పంచాయతీ అధికారి రవీందర్ రెడ్డి. మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత. గ్రామ సర్పంచ్ మునగ పాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. అగ్రి కల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్. గ్రామపంచాయతీ సభ్యులు పోల్కం కిష్టమ్మ శ్రీశైలం. వత్తుల శాలిని సన్నీ కుమార్. ఆకుల వీరి బాబు. సున్నం సప్న కృష్ణ. జటావత్ రూకేష్ నాయక్. పిఎసిఎస్ డైరెక్టర్లు పోల్కం బాలయ్య. కడమోని ప్రభాకర్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. బిఆర్ఎస్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సిద్దు. గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ శేఖర్. కంప్యూటర్ ఆపరేటర్ రాజు నాయక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్.11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్. గ్రామ పెద్దలు అల్లే రవి. కాకి యాదగిరి ముదిరాజ్. మహమ్మద్ ముస్తాక్ కదిరి. మిద్దింటి ప్రభాకర్. కటికల శంకర్ ముదిరాజ్. దుద్దు కృష్ణ యాదవ్. కటికల మైసయ్య ముదిరాజ్. ఎల్జీ శ్రీశైలం. గుర్రం సత్తయ్య. గగనం ఆంజనేయులు. మహేశ్వరం గ్రామ యువకులు మిద్దింటి సిద్దు. లడ్డు నాయక్. నిమ్మగూడెం దయానంద్ గౌడ్. బొమ్మల పైన మహేష్ బాబు. గాజుల రాజు. టి నరేందర్ జి. వద్ది శ్రీశైలం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు,షేక్ హాజీ బాబా, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి

## ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రూపొందించాలి

**- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్**




విజేత,వికారాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు నూతనంగా ఉమ్మడి సర్వీస్ నిబంధనలు రూపొందించాలని ఎస్టీయూ టియస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక న్యూ నారాయణ పాఠశాలలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రపతి ఉత్తర్వులు – 2018 ప్రకారం సర్వీస్ రూల్స్ రూపొందించి, ఖాళీగా ఉన్న 600 కు పైగా ఎంఈవో పోస్టులు, 80 డిప్యూటీ ఈవో క్యాడర్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఈ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీంతో పాఠశాలల పర్యవేక్షణ అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన అన్ని వస్తువులతో కూడిన కిట్ పంపిణీ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అవసరమైన మౌలిక సదుపాయాలు పాఠశాలలు తెరిచేలోగా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం పాండు మాట్లాడుతూ సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతులకు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక ఉల్లాసం

**- పోతర్ల సాంబయ్య యాదవ్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం చేసిన పలువురు నాయకులు**





విజేత మహేశ్వరం : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో పోతర్ల సాంబయ్య యాదవ్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభోత్సవం మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్. ఉప సర్పంచ్ జోరల రమేష్. మహేశ్వరం గ్రామా మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి సభ్యులు గంగపుత్ర సంఘం రాష్ట్ర నాయకులు కూన యాదయ్య. తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ కర్నాటి మనోహర్. పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతర్ల అంబయ్య యాదవ్. మహేశ్వరం గ్రామ మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం. మహేశ్వరం గ్రామ పెద్దలు గోపాల్ రెడ్డి. ఇంద్రకంటి నరసింహ గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్.అల్లే బిక్షపతి. గ్రామపంచాయతీ సభ్యులు ఆకుల వీరి బాబు. సున్నం సప్న కృష్ణ. పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్. శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. మహేశ్వరం గ్రామ ఎంపిటిసి మాజీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్. మండల్ కో ఆప్షన్ మాజీ సభ్యులు సయ్యద్ ఆదిల్ అలీ. గంగారం గ్రామ మాజీ సర్పంచ్ వీర్య నాయక్. మన్సాన్పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్. సేవాలాల్ దేవాలయ కమిటీ చైర్మన్ సీతారాం నాయక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. బిఆర్ఎస్ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్. బిఆర్ఎస్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్దింటి సిద్దు .బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రావణ్ కుమార్. బజరంగ్దళ్ అధ్యక్షులు భీమనపల్లి రాజేష్. ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల అధ్యక్షులు కాకి కుమార్ ముదిరాజ్. కురుమ సంఘం మహేశ్వరం గ్రామ అధ్యక్షులు మిద్దింటి యాదగిరి. కాంగ్రెస్ పార్టీ 10 వ ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్.11 వ వార్డు ఇంచార్జ్ గదగుటి జంగయ్య ముదిరాజ్. గ్రామ పెద్దలు అల్లే రవి. ఎన్ టి వీరప్ప. ఇంద్రకంటి అంజయ్య గౌడ్. పులిగిల్ల రాజ చారి. గుర్రం బిక్షపతి. కటికల మైసయ్య ముదిరాజ్. గుర్రం బాలయ్య. గ్రామ యువకులు పోతర్ల సందీప్ యాదవ్. పెద్దమ్మ శ్రీకాంత్. శశి కాంత్ రెడ్డి.కూన వెంకటేష్. పోతర్ల దినేష్ యాదవ్. పోతర్ల శ్రీకాంత్ యాదవ్. సందుల ఆనంద్. లడ్డు నాయక్. పి ఎస్ వై ప్రొప్రైటర్ బబ్లు యాదవ్. పోతర్ల వారి కుటుంబ సభ్యులు తదితరులు హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,

విజేత
ఆదిలాబాద్
ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్

# ఉత్సాహంగా సాగిన మారథాన్.. ఆకట్టుకున్న యోగా ప్రదర్శనలు..

## - ప్రతీ ఒక్కరూ శారీరకంగా ఫిట్ గా ఉండాలి..! జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా








విజేత, మామడ : ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం కోసం యోగా, వ్యాయామాలను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" యువజన, క్రీడా వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నిర్వహించిన "ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ, మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ" కార్యక్రమాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని శివాజీ చౌక్ (మంచిర్యాల చౌరస్తా) నుంచి ప్రారంభమైన మారథాన్ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఆయా మండల కేంద్రాల్లో యువత, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగా, శారీరక వ్యాయామం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. నిరంతర శారీరక శ్రమ వల్ల అనేక దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవచ్చని, భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు రాకుండా ఉండేందుకు ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. యోగా, ఎక్సర్‌సైజ్‌ల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఈఓ భోజన్న, సిపిఓ జీవరత్నం, మునిసిపల్ కమిషనర్ రవి బాబు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతర కృషి..!

## - జూపల్లిగురుకులాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశం





విజేత, ఆదిలాబాద్ : మైనారిటీల సంక్షేమం, వారి సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (TMREIS) వైస్ చైర్మన్ మహమ్మద్ ఫహీముద్దీన్ ఖురేషి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మైనారిటీ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, వసతి, పారిశుద్ధ్యం తదితర అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు.అలాగే స్థానికంగా మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి పేర్కొన్నారు. సమావేశంలో పలువురు ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై స్పందించిన మంత్రి, సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డీఈవో భోజన్నతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు పై రైతులకు ముఖ్య సూచనలు

విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పరిధిలో జొన్నలు పండించిన రైతు సోదరులకు వ్యవసాయ శాఖ కీలక సూచనలు జారీ చేసింది.ప్రభుత్వం ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు రైతులు కొన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు. రైతులు తమకు కేటాయించిన షెడ్యూల్ (తేదీ) ప్రకారమే కొనుగోలు కేంద్రాలకు జొన్నల ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రానికి వచ్చే ముందు తమ పరిధిలోని క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించి తప్పనిసరిగా టోకెన్ తీసుకోవాలని తెలిపారు. క్లస్టర్ ఏఈఓ వద్ద ముందుగా టోకెన్ పొందిన రైతుల ధాన్యాన్నే నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కొనుగోలు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు. రైతులు ఈ నిబంధనలను గమనించి అధికారులకు సహకరించాలని, కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని



వ్యవసాయ శాఖ, బజార్ హత్నూర్ అధికారులు కోరారు.

# భవిష్యత్తులో సంభవించే ఎలాంటి విపత్తులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సంసిద్ధతతో ఉంది - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




విజేత, జయశంకర్ భూపాలపల్లి : జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ, రాష్ట్ర విపత్తు స్పందన దళం సూచనల మేరకు కాళేశ్వరం నదీ పరివాహక ప్రాంతంలో సోమవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వరదలు సంభవించిన సందర్భంలో ప్రజలను ఎలా రక్షించాలి, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా బృందాలు ఎలా పనిచేయాలనే అంశాలపై ఈ మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. మాక్‌డ్రిల్‌లో భాగంగా వరదల కారణంగా ముంపునకు గురై చిక్కుకున్న ప్రజలను ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు, అగ్నిమాపక, పోలీసు శాఖలు సమన్వయంతో సురక్షితంగా రక్షించే చర్యలను ప్రదర్శించినట్లు తెలిపారు. బోటులు, లైఫ్ జాకెట్ల సహాయంతో ప్రజలను రక్షించి, ప్రథమ చికిత్స అందజేసి అంబులెన్సుల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు.ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించి సహాయక చర్యల నిర్వహణ తీరును దగ్గరుండి పర్యవేక్షించారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రజలను ఎలా రక్షించాలనే అంశంపై మాక్‌డ్రిల్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రభుత్వ శాఖలు సంసిద్ధత సాధించడానికి మాక్‌డ్రిల్ ఎంతో కీలకమని తెలిపారు.జిల్లాలో వరదలు సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక వర్షపాతం నమోదై అత్యవసర పరిస్థితిలు ఏర్పడే అవకాశ మున్నందున కాళేశ్వ రంలో మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు వివరించారు. అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, నీటిపారుదల తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా మధుసూదన్, ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జలకాలాటలలో.. మండు టెండల నుండి చల్లని ఉపశమనం @నిర్మల్ వండర్ లాండ్

## సహజ వాతావరణాన్ని తలపిస్తున్న కృత్రిమ జలపాతం..!





విజేత, మామడ : విద్యాసంవత్సరం ముగిసిపోవడం తో ఇన్ని రోజులు పుస్తకాలతో కుస్తీపట్టిన పిల్లలకు వేసవి సెలవులు వచ్చేశాయి. అయితే గత కొద్దిరోజులుగా విపరీతంగా మండుతు న్న భానుడి ప్రతాపానికి తట్టుకోలేక ఏసీలో ఉన్న,కూలర్లు వాడుతున్నాగానీ తాత్కాలిక ఉపశమనం మాత్రమే కలిగిస్తున్నాయి.నిర్మల్ పట్టణ సమీపాన ఇటీవల ప్రారంభించిన వండర్ ల్యాండ్ ఎండల తీవ్రత నుండి వయోభేదం లేకుండా అన్ని వయస్సులవారిని సేదదీరుస్తుంది. ఉత్సహవంతులకోసం ఏర్పాటు చేసిన అడ్వెంచర్ ఆక్టివిటీస్ ఆరేళ్ల వయస్సు వారి నుండి అరవయ్యేళ్ల వరకు అందరిని ఆకర్షిస్తున్నాయి. పిల్లలు,పెద్దలు,యువకులు చల్లచల్లని నీటిలో జల



కాలాడుతూ, హుషారెత్తించే సంగీతంతో నృత్యాలు చేస్తూ ఆనందిస్తున్నారు.బేజారెత్తిస్తున్న ఎండలవల్ల ప్రతీ రోజు స్కూలు పిల్లలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో వచ్చి ఉత్సాహంగా, ఉల్లాసంగా గడుపుతున్నారు.

# రోడ్డుప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



విజేత, మామడ : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పొన్కల్ గ్రామానికి చెందిన బాయ గంగాధర్ (60) ప్రమాద ప్రమాద స్థలిలోనే మృతిచెందడం జరిగింది. మృతుడు గంగాధర్ తన భార్యను మామడ బస్టాండు వద్ద దింపి బైక్ యూటర్న్ తీసుకునే క్రమంలో నిర్మల్ నుండి కురుట్ల వెళుతున్న కారు వెనకనుండి బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మరణించాడు

# దేగామ విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

## - టెంబి సర్పంచ్, గ్రామస్తుల ఆందోళన




విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని దేగామ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను టెంబి గ్రామ సర్పంచ్ రాంరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు సోమవారం వేకువజామున ముట్టడించారు.గత నెల రోజులుగా టెంబి, మంజారం తండా, ధర్మపురి, అనంతపూర్, చిన్నమీయా తండా గ్రామాలకు గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంరెడ్డి మాట్లాడుతూ తరచూ విద్యుత్ కోతల కారణంగా ప్రజలు ఉక్కపోత, దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రిపూట విద్యుత్ లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు నిద్రలేక అనారోగ్యానికి గురవుతున్నారని వాపోయారు. కరెంట్ లేక తాగునీటి సరఫరా కూడా నిలిచిపోతుండటంతో గ్రామాల్లో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని చెప్పారు.గత రాత్రి 10 గంటలకు నిలిపివేసిన విద్యుత్‌ను ఉదయం 4 గంటల వరకు కూడా పునరుద్ధరించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యపై విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆగ్రహంతో సబ్‌స్టేషన్ వద్దకు వెళ్లగా అక్కడ సిబ్బంది కూడా లేరని తెలిపారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్తులు హెచ్చరించారు.

విజేత
మహబూబ్ నగర్
మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట

# అమ్మాయిపల్లి గ్రామం లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి

- గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్
- ఉప సర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి





విజేత చిన్నంబావి మండలం : చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ ఐక్య సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ ఆరెపల్లి మాధవి మాధవరెడ్డి, బాగ్గరి నరసింహారెడ్డి, ఐకేపీ సిబ్బందితో కలిసిప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని రైతులు తమ వరి ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యానికి తగిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ధాన్యం శుభ్రంగా, తేమ శాతం నిబంధనలకు అనుగుణంగా ఉండేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా రైతులకు గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్, ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, వార్డ్ మెంబర్లు, దర్గయ్య, పావని కవీందర్ గౌడ్, మహేశ్వరమ్మ సత్యారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ గౌడ్, సుకుమారు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురలు, రైతులు, గ్రామపెద్దలు, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణనదిలో విపత్తు నిర్వహణ మాక్ డ్రిల్



విజేత కృష్ణ : భవిష్యత్తులో వరదలు, ప్రకృతి వైపరీత్యాలుసంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కృష్ణా నది పరివాహక ప్రాంతంలో మంగళవారం జిల్లా కలెక్టర్ మాక్ డ్రిల్ నిర్వహించారు వాసు నగర్, ఎల్లమ్మ కుంట కాలనీ పరిసరాల్లో జరిగిన ఈ డ్రిల్‌లో పోలీస్, రెవెన్యూ, ఫైర్, మెడికల్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. విపత్తు సమయంలో శాఖల మధ్య సమన్వయం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధానం, సహాయక చర్యలపై అధికారులు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుతాయి

### - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



విజేత, జయశంకర్ భూపాలపల్లి : భూపాలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో 99 డేస్ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 5K రన్(భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర నుండి కృష్ణా కాలనీ అంబేద్కర్ గ్రౌండ్ వరకు) కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ క్రీడలు యువతలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని, ఆలోచనా శక్తిని అభివృద్ధి చేస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వం పెంపొందుతాయని, యువత ప్రతి రోజూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ యువత ప్రతిభను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , ఆర్డీఓ హరికృష్ణ, జిల్లా క్రీడల అధికారి, డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్నాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలో 2కే రన్, ఫిట్, యాక్టివ్ కార్యక్రమం

### - చిన్నంబావి మండల ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్









విజేత, చిన్నంబావి మండలం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా సోమవారం చిన్నంబావి మండల కేంద్రంలో భారీ స్థాయిలో 2కే రన్, ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సూర్ణ ఆదర్శ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, క్రీడా కారులు, గ్రామ ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన 2కే రన్ గ్రామ, మండల కేంద్ర ప్రధాన వీధుల గుండా కొనసాగింది. ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, వ్యాయామం ప్రాముఖ్యతను చాటిచెప్పడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆరోగ్య సంరక్షణ అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. ప్రతి రోజూ యోగా, రన్నింగ్, వాకింగ్ వంటి శారీరక వ్యాయామాలను అలవాటు చేసుకుంటే శరీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శారీరక చైతన్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, 108 సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్ వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



విజేత, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ తో కలిసి రెవెన్యూ, పోలీసు, పౌర సరఫరాలు సంస్థ, వ్యవసాయ, రవాణా, సహకార శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు మరియు ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్‌లో నమోదు చేయడంలో జాప్యం జరుగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ట్యాబ్ నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, కొనుగోలు వివరాలను సమయానికి అప్‌డేట్ చేయాలని సూచించారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రవాణా, మిల్లింగ్ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఎటువంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




విజేత, జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడిఓసి కార్యాలయంలో పుష్కర విధులు కేటాయించిన అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఈ 12 రోజులు చాలా ప్రధానమని అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో గత సంవత్సరం పెద్ద ఎత్తున సరస్వతి పుష్కరాలు జరుపుకున్నామని, ఆవిధంగానే అంత్య పుష్కరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి అధికారికి కేటాయించిన విధులను బట్టి ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా పర్యటించి ఏర్పాట్లు పరిశీలన చేయాలని ఆదేశించారు. గైర్హాజరైన అధికారులకు, సిబ్బందికి మెమోలు జారీ చేయాలని, తగు చర్యలు నిమిత్తం ఆయా శాఖలకు సిఫారసు చేయనున్నట్లు ఆయన స్పష్టంచేశారు. 21వ తేదీ ఉదయం 5.30 గంటలకు పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి రోజు స్వామీజిలు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రోటో కాల్ పాటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమాచారం సమగ్రంగా అందించేందుకు కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు చేయనున్నామని, అలాగే వాకి టాకీ ద్వారా దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక వైద్యులను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ 12 రోజులు చాలా ముఖ్యమని ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దేవాలయంలో భక్తులు క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు నదిలోకి వెళ్లకుండా గజ ఈతగాళ్ళతో నాటు పడవల ద్వారా పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు సిబ్బందిని పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలిక బస్టాండ్ నుంచి ఘాట్స్ వరకు భక్తుల సౌకర్యార్థం ఉచితంగా షటిల్ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి , డీఆర్వో వసంత కుమారి, భూపాలపల్లి, కాటారం ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేత
నిజామాబాద్
నిజామాబాద్, కామారెడ్డి

# సన్నద్ధతను చాటిన మాక్ ఎక్సర్ సైజ్

- పర్యవేక్షించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లా జనరల్ ఆసుపత్రి, రఘునాథ చెరువు ప్రాంతాలలో కొనసాగిన మాక్ డ్రిల్
- వాస్తవికతను మరిపించేలా సహాయక చర్యలు
- జిల్లా యంత్రాంగాన్ని అభినందించిన జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులు
- డ్రోన్ లు, వాటర్ బోట్ లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- విశేష సేవలు అందించిన ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.సీ.సీ, ఆపదమిత్ర వాలంటీర్లు







విజేత, నిజామాబాద్ ప్రతినిధి : వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం నిజామాబాద్ జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా కొనసాగింది. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమాలు విపత్తుల నిర్వహణలో జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించాయి. విపత్తుల సమయాలలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను మరిపించేలా కొనసాగాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, విపత్తుల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది కళ్ళకు కట్టినట్లు ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. డ్రోన్ లు, వాటర్ బోట్ లు, అంబులెన్స్ లు, అగ్నిమాపక శకటాలు, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.సీ.సీ, ఆపదమిత్ర వాలంటీర్లు మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖిల్లా రఘునాథ చెరువు వద్ద రెండు చోట్ల ఏకకాలంలో విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్ సైజ్ జరిపారు. రఘునాథ చెరువు వద్ద జరిగిన కార్యక్రమాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వయంగా పర్యవేక్షించారు. భారీ వర్షాలు కురిసి వరద ప్రవాహం కారణంగా చెరువు నీటిలో బాధితులు చిక్కుకున్న సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చేపట్టాల్సిన తక్షణ చర్యలను వాస్తవిక రూపంలో మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేసి చూపించారు. చెరువులో మునిగిపోతున్న వారిని డ్రోన్ల సహాయంతో గుర్తిస్తూ, బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది వారిని కాపాడడం, ఒడ్డుకు చేర్చిన వెంటనే వైద్య సిబ్బంది ప్రాథమిక చికిత్స జరిపి అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలించడం వంటి సహాయక చర్యలు అధికార యంత్రాంగం సన్నద్ధతను నిరూపించాయి. సమీపంలోని కేంద్రీయ విద్యాలయంలో రిలీఫ్ క్యాంపు ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి పరమేశ్వర్, డిచ్పల్లి 7వ పోలీస్ బెటాలియన్ అధికారి సత్యనారాయణ, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయస్వామి, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ రంజిత్, శివకుమార్ ఇతర అధికారులు సహాయక చర్యలను పర్యవేక్షించారు. కాగా, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని వరద జలాలు చుట్టుముట్టిన సమయంలో గ్రౌండ్ ఫ్లోర్ లోని పేషెంట్లను హుటాహుటిన పై అంతస్తులకు చేర్చి, వారి ప్రాణాలను ఎలా కాపాడాలి అనే దానిపై మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ఆచరణాత్మక రీతిలో చేసి చూపించారు. నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్ నాగమోహన్ తదితరులు పర్యవేక్షించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, ఫిషరీస్, హెల్త్, ట్రాన్స్పోర్ట్ తదితర అన్ని శాఖలు చక్కటి సమన్వయంతో ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారని ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడించారు. అన్ని శాఖల అధికారులను సమాయత్తం చేస్తూ, ముందస్తుగానే పక్కా పర్యవేక్షణతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఆకస్మిక వరదలు, విపత్తులు సంభవించిన సమయాలలోనూ వాటిని ధైర్యంగా ఎదుర్కొంటారనే నమ్మకాన్ని మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా కలిగించడం జరిగిందన్నారు. విపత్తుల నిర్వహణపై ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని, ప్రకృతి వైపరీత్యాలు, కుంభవృష్టి వర్షాలు కురిసిన సమయాలలో సమర్థవంతంగా సేవలు అందించేందుకు మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 150 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, దిలీప్ కుమార్, డీఆర్ఓ గీత, డీఆర్డీఓ సాయన్న, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు**

కాగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22న నిర్వహించనున్న జిల్లా స్థాయి కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజా పాలన సభలను విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని అట్టహాసంగా జరిగేలా పరస్పర సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హైవే రోడ్డు విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలి

**బీఆర్ఎస్ పార్టీ 13వ డివిజన్ ఇంచార్జి నాయకులు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్**




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజల భద్రత దృష్ట్యా, సి.డబ్ల్యూ.సి గోడౌన్ నుండి సారంగాపూర్ షుగర్ ఫ్యాక్టరీ వరకు హైవే రోడ్డు విస్తరణ పనులను తక్షణమే ప్రారంభించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ 13వ డివిజన్ ఇంచార్జి నాయకులు మహమ్మద్ అక్బర్ నవాజుద్దీన్ జిల్లా కలెక్టర్ ను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ ఆర్ అండ్ బి శాఖ ద్వారా అవసరమైన బడ్జెట్ ఇప్పటికే మంజూరు చేశారని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయినప్పటికీ, సిడబ్ల్యుసి గోడౌన్ నుండి సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ వరకు రహదారి విస్తరణ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. సదరు రహదారి విస్తరణ పనులు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటం వలన, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలుగుతూ, రహదారి ప్రమాదాల ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. ప్రజా భద్రతకు, సులభమైన ట్రాఫిక్ రాకపోకలకు, ప్రమాదాల నివారణకు ఈ రహదారి విస్తరణ అభివృద్ధి అత్యంత అవసరమన్నారు. టెండర్ ఒప్పందం ప్రకారం నిర్దేశించిన కాలపరిమితిలోగా ప్రాజెక్టును పూర్తి చేసి, వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం

## - నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. సోమవారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రాబోయే పదేళ్లు రాహుల్ గాంధీ ప్రధాని కాలేదని అన్న రేవంత్ రెడ్డి.. 2034 తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ గాంధీ ప్రధాని చేస్తానని ఆయనను మోసం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ లో చరిష్మా ఉన్న నేత కొద్దో గొప్ప పేరున్న ప్రియాంక గాంధీని కాంగ్రెస్ నాయకులు గుర్తించడం లేదని పేర్కొన్నారు. సీఎంగా పదేళ్లు ఉండి బాగా సంపాదించి అ పైసలు రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి కావాలని ప్లాన్ చేస్తున్నారని ఎంపి అరవింద్ ఆరోపించారు. కేరళలో కేసీ వేణుగోపాల్ ను సీఎం చేయాలని రేవంత్ రెడ్డి చేతులు కాల్చుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ లో కోమటిరెడ్డి లాంటి నిఖార్సైన నాయకుడు సీయం కావాల్సి ఉండగా పత్తేలు అడే రేవంత్ సీయం అయ్యాడని వ్యాఖ్యనించారు. రాజకీయంగా మహేష్ కుమార్ గౌడ్ ను రేవంత్ రెడ్డి ఖతం పట్టిస్తున్నారని అన్నారు. అందుకే ఇప్పటికీ మహేష్ కుమార్ గౌడ్ రేవంత్ జఫం మానడం లేదని అన్నారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు పరాభావం చెందడమే కాకుండా పరార్ అవుతారని అరవింద్ అన్నారు. నిజామాబాద్ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారని ఎంపి అరవింద్ ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఔటర్ రింగ్ రోడ్డు మంజూరు చేయకపోయిన పీసీసీ చీప్ మహేష్ కుమార్ , ప్రభుత్వ ప్రధాన సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజామాబాద్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఎప్పటికీ పూర్తి కాదని అన్నారు. అందుకు సంబంధించిన లెక్కలు పత్రాలు ప్రదర్శించారు. నిజామాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు కోసం 100 కార్లు వెళ్లి సీఎం ను కలవాలని బిజెపి అర్బన్, రూరల్ నాయకులు సూచించారు. ఒక వేళ అపాయింట్ ఇవ్వకపోయినా, నిధుల విడుదల చేయకపోయిన అందరు రోడ్డెక్క లని అన్నారు. దానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు బోర్డుకు స్థలం కేటాయించమంటే కాంగ్రెస్ నాయకులు డిసిసి భవనంకు కేటాయించకున్నారని దానికి 10 రోజుల్లో స్పందించకపోతే పసుపు రైతులు ఆందోళనకు సిద్ధం కావాలని దానిలో తాను పాల్గొంటానని అరవింద్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధుల కోసం రోడ్డెక్కితే కాంగ్రెస్ నాయకుల్లలో వణుకు రావాలన్నారు. జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయం స్థలం మంజూరు కోసం చేపట్టాల్సిన ధర్మదీక్ష ఎసిపి అనుమతి ఇవ్వలేదని, ఆయన ఫక్తు కాంగ్రెస్ కార్యకర్తలాగా పని చేస్తున్నారని అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు రాజకీయ భవిష్యత్తు లేకుండా పోతుందని అన్నారు. బండి సంజయ్ తనయుడి కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది వ్యాఖ్యనించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు.

# పోలీసు ప్రజావాణికి 42 ఫిర్యాదులు

## - ఫిర్యాదులు స్వీకరించిన పోలీస్ కమిషనర్ సాయిచైతన్య




విజేత, నిజామాబాద్ ప్రతినిధి : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి 42 ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను స్వీకరించిన సీపీ వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ల యొక్క ఎస్.ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్య లు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ వెల్లడించారు.

# వైన్స్ పర్మిట్ రూమ్ లో వ్యక్తి మృతి

## - మృతదేహంతో కుటుంబ సభ్యుల ఆందోళన




విజేత, పెద్ద శంకరంపేట్ : మెదక్ జిల్లా పెద్దశంకరంపేట్ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట పట్టణంలోని శంకరంపేట వైన్స్ సిట్టింగ్ రూమ్ లో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అశోక్ )40) ఆదివారం సాయంత్రం శంకరంపేట వైన్స్ లో మందు తీసుకొని పర్మిట్ రూంలో మద్యం సేవించి అకస్మాత్తుగా మరణించడంతో పెద్ద శంకరంపేటలో కలకలం రేపింది. మృతికి వైన్ షాప్ యాజమాన్యమే కారణమని వైన్స్ ముందు శవాన్ని పెట్టి మృతుని బంధువులు ధర్నాకు దిగారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఏ ఎస్ఐ చంద్రమోహన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపడుతున్నారు. శంకరంపేట వైన్స్ ప్రధాన రహదారిపై ఉండడంతో వాహన చోదకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ పర్మిట్ రూంలోనే మద్యం సేవించడం వెంటనే అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందడం పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్

## - కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



విజేత, పెద్ద శంకరంపేట్ : పెద్ద శంకరంపేట్ మండలంలోని శంకరంపేట్ గ్రామంలో సోమవారం ఎంపీడీవో క్రాంతి కుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్‌తో కలిసి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కార్మికుల హాజరు, పని ప్రదేశంలో కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు.వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్న కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అలాగే పని ప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి అవసరమైన అన్ని సౌకర్యాలుకల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఈవో వెంకట రాములు, టీఏ మోహన్, ఎఫ్ఏ రమేష్, అంగన్వాడి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై చీత ఫోర్స్ తనిఖీలు

## - 38 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం



విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలో అక్రమంగా రవాణా, కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్‌చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీత ఫోర్స్, పోలీసు సిబ్బంది సోమవారం తెల్లవారుజామున నుంచి ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని నాల్గవటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రిలయన్స్ షాపింగ్ మాల్ ఎదురుగా రోడ్డుపై అనుమానాస్పదంగా వెళ్తున్న అశోక్ లేలాండ్ వాహనం నెంబర్ టీఎస్ 16 యు సి 8373 ను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 30 క్వింటాళ్ల బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనంచేసుకున్న బియ్యం ,వాహనాన్ని తదుపరి విచారణ నిమిత్తం 4 టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజాహిద్ నగర్ కాలనీలో గల అబ్దుల్ అల్తాఫ్ వద్ద అక్రమంగా కొనుగోలు చేసిన దాదాపు 6 క్వింటాళ్లపీడీఎస్ రైస్ పట్టుకుని సంబంధిత పోలీసులకు అప్పగించారు. రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్తయిద్ పుర కాలనీలోగల సయ్యద్ సాజిద్ అలీ వద్ద రెండు క్వింటాళ్ల పీడీఎస్ రైస్ స్వాధీనం చేసుకొనిసంబంధిత ఎస్ హెచ్ ఓ కు అప్పగించారు. రేషన్ బియ్యం కొనుగోలు, అక్రమరవాణాపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# పారిశ్రామిక ప్రమాధాలపై విజయవంతంగా ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్

## - నిశితంగా పర్యవేక్షణ చేసిన అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ








విజేత, సంగారెడ్డి ప్రతినిధి : సంగారెడ్డి, పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసు కునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలోని బయోకాన్ లిమిటెడ్ పాశమైలారంలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తయింది. అదనపు కలెక్టర్ పాండు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసి చూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటి చెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ బృందం మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, విద్యుత్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వ యంతో మాక్ డ్రిల్ విజయవంతమైందన్నారు.అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ, కంపెనీలో ఏర్పాటు చేసిన ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ సమర్థవంతంగా పనిచేస్తోందని తెలిపారు. ఏ కంపెనీలోనైనా ప్రమాదం సంభవించిన వెంటనే సంబంధిత అధికారులు పోలీసు శాఖకు సమాచారం అందజేయాలని సూచించారు. అలాగే, కంపెనీ యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖలకు వెంటనే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన తొలి దశలో వేగంగా స్పందించడం వల్ల ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది , ఆయా బృందాలు సమన్వయంతో పనిచేయడం వల్ల మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించగలిగామని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వర రావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ , విద్యుత్ శాఖ ల అధికారులు, బయోకాన్ కంపెనీప్రతినిధులు,కార్మికులు , తదితరులు పాల్గొన్నారు.

# తడ్కల్‌లో ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి



విజేత, కంగ్టి : కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న పనులను గ్రామ సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న మట్టి పనులు, కాలువల శుభ్రత, చెట్ల సంరక్షణ పనులు మరియు గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి కూలీలతో మాట్లాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుగుణ మల్లారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఉపాధి హామీ పనుల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా అందుతోందన్నారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. కూలీలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.గ్రామాభివృద్ధి కోసం ప్రతి పనిని పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజల సహకారంతో తడ్కల్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో పచ్చదనం పెంపు, నీటి సంరక్షణ పనులు చేపట్టడం వల్ల భవిష్యత్తులో గ్రామానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకుడు కృష్ణారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ విష్ణు, ఉపాధి హామీ కూలీలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానకి ప్రజావాణి కార్యక్రమం

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ
- ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు..
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్



విజేత, సంగారెడ్డి : ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విన్న ఎస్పీ, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా, తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

Printed , published and owned by Dr.B.ANIL KUMAR ,@ 407 tharnaka, Hyderabad, Telangana state.Published at DAIWIK PUBLICATIONS Pvt.Ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , warangal dist.telangana state , Editor Dr.B.ANILKUMAR ,RNI TELTEL/2021/81079,cell : 7702866885 , vijethatelugudaily@gmail.com.

# ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవం సందర్భంగా 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**రెటీనా సహా క్లిష్ట కంటి వ్యాధులకు ఉచిత చికిత్సలు : డాక్టర్ విజయ్ కృష్ణ**



విజేత, చిలకలూరిపేట : చిలకలూరిపేటలో గత 40 సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రాజా రమేష్ కుమారుడు, విజయ్ కృష్ణ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ విజయ్ కృష్ణ మాట్లాడుతూ, మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన కుమారుడు ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో ఈ నెల 29వ తేదీ శుక్రవారం చిలకలూరిపేటలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటివరకు కంటి శుక్లాల సమస్యలకు మాత్రమే పరిమితమైన సేవలను ఈసారి మరింత విస్తృత స్థాయిలో అందిస్తున్నామని వెల్లడించారు. రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్‌తో పాటు కంటికి సంబంధించిన పలు క్లిష్ట సమస్యలకు సైతం నిపుణులైన వైద్యులచే ఉచితంగా చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు.సాధారణంగా లక్ష రూపాయలకు పైగా ఖర్చయ్యే అత్యాధునిక వైద్య చికిత్సలను పూర్తిగా ఉచితంగా అందించడం ఈ శిబిరం ప్రత్యేకత అని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు.ప్రజాసేవలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అందిస్తున్న సేవలు అభినందనీయమని డాక్టర్ విజయ్ కృష్ణ కొనియాడుతూ ప్రత్తిపాటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్ కృష్ణ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమూల్యమైన సేవలకు ఆపన్న హస్తం

- **ఆనారోగ్యంతో మరణించిన హోంగార్డు కుటుంబానికి అండగా నిలిచిన హోంగార్డులను అభినందించిన పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జె వి. సంతోష్**



విజేత, పల్నాడు : తోటి సహోద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి, మరణించిన హోంగార్డు కుటుంబానికి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హోంగార్డులు. అభినందించిన అదనపు ఎస్పీ జె వి.సంతోష్ హెచ్.జి– 862 జి.ప్రభాకర్ రావు ఆర్టీవో ఆఫీస్, గుంటూరు నందు విధులు నిర్వర్తిస్తూ డిసెంబర్ .4.2025వ తేదీన పాము కాటు కారణంగా మరణించడం జరిగింది.అందుకు గాను వారి కుటుంబానికి హోంగార్డు లు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000 సాయం చేసారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000 చెక్కును జి.ప్రభాకర్ రావు భార్య అయిన జ్యోతి కి జిల్లా అదనపు ఎస్పి (అడ్మిన్) జె వి సంతోష్ చేతుల మీదుగా అందచేశారు. సాటి హోంగార్డ్ లకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హోమ్ గార్డులను అదనపు ఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ తో పాటు వెల్ఫేర్ ఆర్.ఐ ల.గోపీనాథ్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ పోలేరమ్మ తల్లి ద్వాదశ జాతర మహోత్సవాలు

**యువ నేత మండలనేని చరణ్ తేజకు ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వానం**



విజేత చిలకలూరిపేట : పట్టణంలోని 25వ వార్డు, బొందిలిపాలెంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ తల్లి ద్వాదశ జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలను పురస్కరించుకుని, మే 24, 2026న నిర్వహించబోయే ద్వాదశ వార్షికోత్సవ మహోత్సవానికి జనసేన పార్టీ నియోజకవర్గ యువ నాయకులు, ప్రముఖ ప్రదాత మండలనేని చరణ్ తేజకు ఘనంగా ఆహ్వానం అందింది. ఆలయ కమిటీ సభ్యులు చరణ్ తేజ కార్యాలయానికి విచ్చేసి, చరణ్ తేజ ను మరియు జనసేన పార్టీ సమన్వయకర్త తోటరాజ రమేష్ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఊలపాడు గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ 1 అన్నపూర్ణ



విజేత,రామసముద్రం : మండలం ఊలపాడు గ్రామ పంచాయతీని ఎంపిడిఓ 1 అన్నపూర్ణ సందర్శించారు. సోమవారం హరిజనవాడను పరిశీంచారు. గ్రామంలో సిమెంట్ రోడ్డు ఎత్తు కావడంతో వర్షపు నీరు, మురుగు నీరు తమ ఇళ్ల మధ్యన ఉండిపోయి దురువాసన కొడుతుందని గ్రామ ప్రజలు ఆమెకు తెలియజేసారు, ఆమె ప్రజలతో మాట్లాడుతూ వర్షపు నీరు ఇళ్ల మధ్యన నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటామని హరిజన వాడ ప్రజలకు తెలిపారు. మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణం రాజు యాదవ్, పంచాయతీ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# పర్రిపాటికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఈసీ

- **రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఈసీ మెంబర్ గా నియమితులైన పర్రిపాటి కి సత్కారం...**



విజేత, భీమవరం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ ఈసీ మెంబర్ గా పర్రిపాటి బాల బాలాజీ సత్యనారాయణ గుప్తా (శ్రీను) నియమితులయ్యారు. భీమవరం వాసవి క్లబ్, త్రిశూల్ మాట్రిమోనీ ఇతర సేవా సంఘాల సభ్యులు సోమవారం పర్రిపాటి శ్రీనివాస్ ను సత్కరించారు. పదవులు బాధ్యతలను మరింత పెంచుతాయని, ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలని పలువురు వ్యక్తం అన్నారు. పర్రిపాటి మరెన్నో పదవులను అధిరోహించాలన్నారు. అనంతరం పర్రిపాటి శ్రీనివాస్ ను సత్కరించారు. కార్యక్రమంలో భీమవరం వాసవి క్లబ్ అధ్యక్షులు మునగ చిన్నయ్య, కార్యదర్శి బంగారు రజనీకాంత్, కోశాధికారి కారుమూరి గుప్తా, చంద్రాజీ, సత్యనారాయణ రాజు, ఓలేటి శ్రీనివాస గుప్తా, తటవర్తి కిరణ్, బాల మురళి, నందిపాటి రామకృష్ణ, పైడిమర్రి ఆనంద్ కుమార్, అయితే కృష్ణారావు, బైసాని సాయి, చలపతి, కంచర్ల కొండ, ఇన్నమూరి శ్రీనివాస్, పెరుమల కొండ, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలి...



విజేత, భీమవరం : మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఏదైనా సాధించవచ్చని రాజ్యసభ మాజీ సభ్యురాలు, టిడిపి భీమవరం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తోట సీతారామలక్ష్మి అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా భీమవరం ఎన్ వి ఆర్ హాస్పిటల్లో మావుళ్ళమ్మ పిఅమ్మవారి దేవస్థానం ట్రస్ట్ సభ్యులు మిర్తిపాటి గున్నేశ్వరావు అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మాజీ ఎంపీ సీతారామలక్ష్మి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి మహిళ తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రతి మహిళ కుటుంబానికి వెన్నెముక లాంటిదని, మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. టిడిపి రాష్ట్ర నాయకులు మెంటే పార్ధసారధి, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన ఉండాలన్నారు. ఆరోగ్యాలు సరిగా లేనప్పుడు వైద్య శిబిరాలకు వస్తారని అలా కాకుండా ముందస్తుగానే పరీక్షలు చేయించుకోవాలన్నారు. డా ఎన్ విఆర్ గోపాలరాజు, డా లక్ష్మీ ప్రత్యూష మాట్లాడుతూ ప్రస్తుతం మనలో ఆహార అలవాట్లు మారాయని, కష్టపడడం కూడా తగ్గిపోయిందని, అందువల్ల రోగాలు కూడా పెరిగిపోవడం జరుగుతోందన్నారు. మనమందరం మంచి లైఫ్ స్టైల్ ను అలవాటు చేసుకోవాలని, ఏ రోగాలు రాకుండా ఏమి జాగ్రత్తలు తీసుకోవాలన్న మెడికల్ క్యాంపుల ద్వారా తెలుసుకోవాలన్నారు. అనంతరం మహిళలకు ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ ఎండి షబీనా బేగం, మాదాసు కనకదుర్గ, విజ్జురోతి రాఘవులు, చెరుకు తిరుపతిరావు, మైలబత్తుల ఐజాక్ బాబు, లక్ష్మి జగదీశ్వరీ మల్లువలస రాము రాధ ,రజియా తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు అడ్డగోలుగా ప్రజల కష్టాన్ని దోచేసి.. నేడు వీధిపోరాటాలా? : ప్రత్తిపాటి



విజేత, చిలకలూరిపేట : "మతిలేని రాజకీయాలతో వైసీపీ ప్రజల్లో మరింత పలచనవుతోంది. అధికారంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు సిద్ధాంతాన్ని క్రమం తప్పకుండా ఆచరించి, ప్రజలకు రోజూ పట్టపగలే చుక్కలు చూపించిన ఘనకీర్తి వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. ఆస్తిపన్ను, చెత్తపన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఆర్టీసీ, నీటి వినియోగ ఛార్జీల పెంపు సహా, 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజల కష్టాన్ని పాయసంలా దిగమింగినవారు..నేడు ఇంధన ధరలపై వీధిపోరాటాలు చేయడం విడ్డూరంగా ఉంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావమే ఇంధన సంక్షోభానికి కారణమని వైసీపీకి తెలియదా? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంతో సంబంధం లేకుండా, భారత్ తో పాటు, అనేక దేశాలు యుద్ధ ప్రభావంతో ఇబ్బందులు పడుతున్నది నిజం కాదా? 2019–24లో పన్నులు, ధరల పెంపుతో ప్రజల్ని పీడించిన వైసీపీ ప్రభుత్వం.. రాజకీయ నిరసనలు చేయడం హాస్యాస్పదం.

**పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ భారం మోపినప్పుడు జగన్ కు ప్రజలు గుర్తురాలేదా?**

దేశంలో ఏపీలోనే పెట్రోల్ , డీజిల్ ధరలు అధికమని 2020లో పార్లమెంట్ సాక్షిగా కేంద్రం ప్రకటించినప్పుడు జగన్ కు ప్రజలు, వారి కష్టాలు గుర్తురాలేదా? పెట్రోల్.. డీజిల్ పై అధిక వ్యాట్, రోడ్ల అభివృద్ధి సెస్సుతో ప్రజల జేబులకు చిల్లు పెట్టిన ఘనత జగన్ సర్కార్ దే. వైసీపీ ప్రభుత్వం వ్యాట్ రూపంలో ఏటా రూ.900 కోట్ల నుంచి రూ.1000 కోట్ల వరకు ప్రజల ముక్కుపిండి వసూలు చేసింది. నాడు అడ్డగోలుగా ప్రజల కష్టం దోచేసిన వైసీపీ నేతలు... నేడు నిస్సిగ్గుగా రాజకీయలబ్ధికోసం వెంపర్లాడుతున్నారు. జగన్ అనాలోచిత అహంకారపూరిత నిర్ణయాలతో ఐదేళ్లు ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఇసుక, మద్యం కుంభకోణం, ప్రకృతి వనరుల దోపిడీ, కృత్రిమ భూ సమస్యల సృష్టితో సామాన్య, మధ్య తరగతి వర్గాల జీవితాల్ని జగన్ పూర్తిగా రోడ్డున పడేశాడు.కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల మేలే కోరుతుంది అనడానికి విద్యుత్ ఛార్జీల ట్రూ డ్రౌనే నిదర్శనం. యూనిట్ కు 13 పైసల తగ్గింపు ప్రయోజనాల్ని నేరుగా ప్రజలకు అందించి, తమది ప్రజా ప్రభుత్వమని నిరూపించింది. జగన్ విద్యుత్ సంస్థలపై మోపిన రూ.4,500 కోట్ల ట్రూ అప్ భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం భరిస్తోంది. జగన్ చేసిన లక్షల కోట్ల అప్పులు భారం ప్రజలపై పడకుండా, సంక్షేమ.. అభివృద్ధి ఫలాలు ప్రజలకు పంచుతోంది." అని ప్రత్తిపాటి సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



# కనగాని గ్రామంలో శ్రీవీరాంజనేయ స్వామి తిరుణాల్లు ఘనంగా ఉట్లోత్సవం





విజేత, రామసముద్రం : మండల కేంద్రంలోని చొక్కాండ్లపల్లె గ్రామ పంచాయతీ కనగాని గ్రామ సమీపంలో కొలువైన శ్రీవీరాంజనేయ స్వామి తిరుణాలు ఉట్లోత్సవం సోమవారం గ్రామస్థులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుణాలు సందర్భంగా ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణ పచ్చని తోరణాలు కట్టి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. శ్రీ వీరాంజనేయ స్వామి వారికి సోమవారం ఉదయం ఆలయ అర్చకులు అచ్యుత రావు, శివాశర్మ ఆలయాన్ని శుద్ధి చేసి స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలతో స్వామిని అలంకరించారు, స్వామి వారిని భక్తులకు దర్శనం బాగ్యం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు. అలాగే ఆలయం వద్ద కనులు పాండువగా ఉట్లోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉత్సాహం తిలకించడానికి చుట్టు పక్కల గ్రామాల నుండి కాక బెంగళూరు నుండి భక్తులు తరలివచ్చారు. ఆలయం వద్ద గ్రామస్థులు ఆధ్వర్యంలో అన్న సంతర్పణ నిర్వహించారు, ఈ తిరుణాలు వేడుకల్లో పాల్గొన్న వైసీపీ పార్టీ స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న,పాపి రెడ్డి నందకిషోర్ రెడ్డి, రెడ్డి వారి సోమశేఖర్ రెడ్డి, రాజారెడ్డి,సల్లా సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# 28న 33వ జాతీయ నృత్య, నాటక పోటీలు

విజేత (తాడేపల్లిగూడెం) : పశ్చిమ గోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలోని బుద్దాల కన్వెన్షన్ హాలులో 28న 33వ జాతీయ స్థాయి నృత్య పోటీలు, సాంఘిక, పౌరాణిక నాటక ప్రదర్శనలు ఘనంగా నిర్వహించనున్నట్లు బి.వి.ఆర్ కళాకేంద్రం అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు పాత్రికే యుల సమావేశంలో తెలియజేశారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకొని తొలిసా రిగా ఆయన పేరిట ఉత్తమ కళాకారులకు 'ఎన్టీఆర్ అవార్డు'లను, ఒక ప్రముఖ నర్తకికి 'నాట్య రవళి' బిరుదును ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటిం చారు. 28న ఉదయం 9:00 గంటల నుండి రాత్రి 12:00 గంటల వరకు జానపద, కూచిపూడి నృత్య పోటీలు, పౌరాణిక, సాంఘిక నాటకాల్లో ఏకపాత్రాభినయ ప్రదర్శనలు నిరంతరాయంగా జరుగుతా యని చెప్పారు. కళాకారుల కోసం ముందు రోజు నుంచే వసతితో పాటు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.సమావేశంలో పాల్గొన్న తెలుగు పండితులు, బి.వి.ఆర్ కళాకేంద్రం సభ్యులు పసుపులేటి రామచంద్రరావు మాట్లాడుతూ కళలను, కళాకారులను బ్రతికించడం కోసం బుద్దాల



రామారావు తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయ కుండా ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని, ప్రజలందరూ ఈ కళలను ఆదరించాలని కోరారు. అనంతరం కార్యక్రమ బ్రోచర్‌ను ఆవి ష్కరించారు. సమావేశం లో బి.వి.ఆర్ కళాకేంద్రం సభ్యులు పాలడుగు సతీష్, పి.టి. వెంకన్న, ఎన్.వి. రమణ, లింగంపల్లి గాంధీ, ఏ.ఎస్. రాజు, దాసరి కాశీ విశ్వనాధం, కె.కె. రాజు, తగరంపూడి మురళి, శరత్, సుందర కామేష్, బాబురావు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ ప్రయత్నం తగదు

## ఎంప్లాయీస్ నేత ఎం.డి. ఆలీ

విజేత (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : ప్రజా రవాణాలో ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేయడం తగదని, ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే కొనుగో లు చేయాలని ప్రజారవాణా శాఖ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. ఆలీ డిమాండ్ చేశారు. ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాడేపల్లిగూడెం ఆర్టీసీ గ్యారేజీ గేటు వద్ద జరిగిన రెండోరోజు ధర్నాలో ఆలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగులను ఉద్దేశించి ఆలీ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీనే కొనుగోలు చేయాలని, మూసి వేసిన ఆర్టీసీ డిపోలను తిరిగి తెరవాలని, ఆర్టీసీలో ఖాళీలను భర్తీ చేయాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అప్కాస్ లో చేర్చి వారికి ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని యూనియన్ కోరుతుందని తెలిపారు. ఆర్టీసీ స్థలాలను ప్రైవేటు వారికి అప్పగించే విధానం విడనాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ కమిషనర్ ను వెంటనే నియమించాలని, ఈలోగా తాత్కాలిక భృతి ప్రకటించా లని , డి.ఎ. బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీకి సంబంధించిన ముప్పై తొమ్మిది సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రెండురోజుల ఆందోళన విజయవంతం అయ్యిందని, యాజమాన్యం దీనిపై స్పందించని పక్షంలో



ఉద్యోగుల ఆందోళన ఉధృతం చేయాల్సి ఉంటుందని ఆలీ స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సిబ్బంది ఎర్ర బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.కార్య క్రమానికి డిపో కమిటీ అధ్యక్షుడు టి.బుజ్జి బాబు , రాష్ట్ర మెయింటెయినెన్స్ కమిటీ సభ్యుడు శివ, కోశాధి కారి నరసింహ, వీరన్న, భాషా నాయకత్వం వహించారు.

# జిల్లాలో మాతా, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదు

## - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీతాబాయి

విజేత, భీమవరం : మాతృ మరణాలు మరియు శిశు మరణాల సబ్ కమిటీ అంతర్గత సమీక్ష సమావేశం సోమవారం కార్యాలయం నందు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి.గీ తాబాయి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 2026 ఏప్రిల్ నెలలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నమోదైన 0–5 సంవత్సరాల మధ్య వయస్సు గల ఐదు శిశు మరణాలపై విపులంగా చర్చించారు. పెదాకాపవరం, స్కావెంజర్స్ కాలనీ – నరసాపురం, పెంటపాడు, వీరవాసరం మరియు కాళ్ళ ప్రాంతాలలో చోటు చేసుకున్న ఈ మరణాల కారణాలను సంబంధిత వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో విశ్లేషించారు. ప్రతి కేసును వైద్యపరంగా, సామాజిక పరిస్థితుల పరంగా, గర్భిణీ స్త్రీల మరియు శిశువుల ఆరోగ్య సేవల అందుబాటు కోణంలో సమీక్షించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై సూచనలు జారీ చేశారు. గ్రామస్థాయిలో గర్భిణీల నమోదు, శిశువుల టీకాలు, పోషకాహార పర్యవేక్షణ, ప్రసూతి ముందు మరియు అనంతర వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ జి. గీతాబాయి మాట్లాడుతూ, మాతృ మరియు శిశు మరణాలను తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించి తక్షణ వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి శిశు మరణాన్ని అత్యంత ప్రాముఖ్యంతో పరిగణించి, మూలకారణాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి



డాక్టర్ దేవ సుధా లక్ష్మి , చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మాధవి కళ్యాణి, డాక్టర్ సాయి కిరణ్మయి, జిల్లా గణాం కాధికారి ఎం.ఎస్.ప్రసాద్, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి , సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరపేదలకు వరం

## స్వయం బ్రాండ్" పై అవగాహన శిక్షణ కార్యక్రమం

### - డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్...



విజేత, భీమవరం : డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు విస్తృత స్థాయిలో మార్కెటింగ్ అవకా శాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం "స్వయం" అనే ఏకైక బ్రాండ్ పేరుతో ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్ తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు "స్వయం బ్రాండ్" కు సంబంధించిన అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా మహిళల తయారీ ఉత్పత్తులకు ఒకే గుర్తింపును తీసుకురావడం, మార్కెట్లో ప్రత్యేక స్థానం కల్పించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం లక్ష్యంగా "స్వయం" బ్రాండ్‌ను ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బ్రాండ్ ద్వారా మహిళా సంఘాలు తయారు చేస్తున్న ఆహార పదార్థాలు, హస్తకళా ఉత్పత్తులు, గృహోపకరణాలు, ఇతర గ్రామీణ ఉత్ప త్తులను సమగ్రంగా మార్కెటింగ్ చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహిం చిన శిక్షణా కార్యక్రమంలో ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలు, ప్యాకేజింగ్ విధానం, బ్రాండింగ్, లేబెలింగ్, మార్కెటింగ్ వ్యూహాలు, వినియోగదారుల ఆకర్షణ, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విక్రయ అవకాశాలపై మహిళా వ్యాపారవేత్తలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. "స్వయం" బ్రాండ్ ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారత మరింత బలోపేతం అవుతుందని, మహిళల ఉత్పత్తులకు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మార్కెట్ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తుల్లో నాణ్యత, పరిశుభ్రత, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 15వ తేదీన రాష్ట్రవ్యా ప్తంగా "స్వయం" బ్రాండ్‌ను అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, డిఆర్డిఏ డిపిఎం లైవ్లీ హుడ్స్ కుసుమ కుమారి, డిపిఎం కె.శ్రీనివాస్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికా రులు, మహిళా వ్యాపారవేత్తలు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మైరాల దంపతులకు ఘన సన్మానం



విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : వివేకానంద సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు,జల గనిక దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సంస్థ ట్రెజరర్ అడపా శివప్రసాద్,ఏలేశ్వరం పట్టణ ఇంచార్జ్ పెండ్యాల రాజు ఆధ్వర్యంలో కొత్త ఎర్రవరం స్వగృహంలో చిరు సత్కారం చేశారు.ఈ సందర్భంగా శివ,రాజులు మాట్లాడుతూ సేవా సమితి అధ్యక్షులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నామన్నారు. అలాగే భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో వాతాడ డేవిడ్ రాజ్, బోడపాటి మహేష్, ఆకుల శివాజి, సేనాధిపతి రాజబాబు, నిమ్మాది బుచ్చిబాబు, మల్లిబాబు, దారా మణికంఠ, పెండ్యాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో మజ్జిగ పంపిణీ



విజేత , ప్రత్తిపాడు ప్రతినిధి : కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో 12వ వారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.మజ్జిగ చలివేంద్రాన్ని ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి సోమవారం వేసవి దాహార్తిని తీర్చేందుకు రోగులకు మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందని ఈ వారం సామంతుల కిషోర్, కామేష్ ఆర్థిక సహకారంతో మజ్జిగను పంపిణీ చేసామన్నారు.అలాగే ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పట్టణ యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి చొరవతో 9 మంది వైద్యులు సేవలను అందించడం జరుగుతుందని, ఆస్పత్రి అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలంచర్ల నాగేశ్వరరావు, వాగు బద్రిష్,స్కూల్ చైర్మన్ శ్రీను, నాగు, బుజ్జి, నానాజీ, వాగు రాకేష్, ఆస్పత్రి సిబ్బంది చక్రవర్తి, ప్రమీల, సెక్యూరిటీ గోడత రాజు, రామకృష్ణ, నాని, వెంకటలక్ష్మి , మేరీ తదితరులు పాల్గొన్నారు.